

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 18-05-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 46 రూ॥ 6.00


**జిల్లాల వారిగా డిఎం ,డిఎస్‌ఓ, డిటిల అక్రమాలు , ఆస్తులపై త్వరలో వరుస కథనాలు మీ “నేటిధాత్రి”లో**

## “సివిల్ సప్లై”లో అవినీతి పందికొక్కులు”... ఎపిసోడ్ 1


# చిన్న మిల్లర్లు చితికి పోతున్నారు!

# ఉద్యోగులు వేధించుకు తింటున్నారు!!

## మిల్లర్లను వేదించొద్దన మంత్రి , కమిషనర్ ఆదేశాలు జారీ చేసినా పెడ చెవిన పెడుతున్నారు





- ఉద్యోగుల తీరుతో మిల్లర్లు ఆగమౌతున్నారు
- పై స్థాయి అధికారుల కళ్లు గప్పి అక్రమాలకు తెగబడుతున్నారు
- ప్రభుత్వాన్ని ఉద్యోగులే అబాసుపాలు చేస్తున్నారు




- దశాబ్దాల తరబడి ట్రాన్స్‌ఫర్లు లేకుండా తిష్ట వేసుకుని కూర్చున్నారు
- ఏసిబి,ఇన్‌కం ట్యాక్స్ అధికారులు దాడులు చేస్తే సివిల్ సప్లయ్ ఉద్యోగుల బండారం మొత్తం బైటపడుతుంది
- అవినీతికి అలవాటు పడి మిల్లర్లను పీడించే వారి పీడ పోతుంది






- సన్న బియ్యం పథకాన్ని తూట్లు పొడిచేలా కుట్రలకు ఉద్యోగులే తెర తీస్తున్నారు
- అడిగినంత ఇవ్వలేని చిన్న మిల్లర్లకు ఉద్యోగులు నరకం చూపిస్తున్నారు
- నెలనెల మిల్లర్లు లక్షల రూపాయలు అప్పులు చేసి బ్యాంకుల వడ్డీలు చెల్లించుకుంటున్నారు
- ప్రభుత్వ ఆదేశాలను డిటి స్థాయి ఉద్యోగి కూడా లెక్క చేయడం లేదు
- డిఎం, డిఎస్ఓ, డిటిలు అక్రమాలకు బాగా అలవాటు పడ్డారు
- ఇండస్ట్రీస్‌ను కాపాడాల్సిన అధికారులు చిన్న మిల్లర్లను చంపేస్తున్నారు
- మిల్లర్లకు ప్రభుత్వం మీద అపోహలకు కారకులౌతున్నారు
- ప్రభుత్వాన్ని మిల్లర్లు నిందించేలా ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు
- చిన్న మిల్లర్లకు వడ్లు కేటాయించకుండా నాటకాలాడుతున్నారు
- మిల్లర్ల మీద లేనిపోనివి సృష్టించి, ప్రభుత్వ లక్ష్యాలకు గండి కొడుతున్నారు
- లక్షలకు లక్షలు లంచాలు వసూలు చేస్తున్నారు
- ఉద్యోగుల తీరుతో మిల్లర్లు నష్టాల బారిన పడి అప్పుల పాలౌతున్నారు
- అధికారులకు లంచాలివ్వలేక మిల్లర్లు నలిగిపోతున్నారు
- కొత్తగా ఎవరైనా మిల్లులు ఏర్పాటు చేసుకోవాలంటే భయపడిపోతున్నారు
- డిటి స్థాయి ఉద్యోగులు కూడా మిల్లర్లను అల్లాడిస్తున్నారు
- ఒక రకంగా ఏడిపించుకు తింటున్నారు
- కోట్ల రూపాయల అప్పులు చేసి మిల్లులు పెట్టుకుంటే వడ్లు కేటాయించడం లేదు
- అన్యాయాలకు తెగబడుతున్నారు
- మిల్లర్లకంటే మించిన ఆస్థులు సంపాదించుకుంటున్నారు

10 లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




నిష్పాక్షిక వార్తల నివేదిక

నేటిధాత్రి®

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

తెలుగు వార్త పత్రిక






ఆదివారం 18-05-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 46 రూ॥ 6.00





ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888






# ఆపరేషన్ సింధూర్ తో పెరిగిన భారత ప్రతిష్ఠ

## అమెరికా, చైనాలను సవాలు చేసే స్థాయికి ఎదుగుతున్న భారత్

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

### ♦భౌతికంగా దెబ్బతిన్న పాక్, పరోక్షంగా ఓడిన చైనా, తుర్కియే



### ♦పహల్గామ్ మృతులకు కనీసం సంతాపం తెలపని ఎర్డొగాన్



### ♦భారత్, చైనా, తుర్కియేలకు ప్రయోగశాలగా మారిన పాక్

డెస్క్,నేటిధాత్రి:

పహల్గామ్ దాడి, అనంతరం భారత్ సిందూర్ పేరుతో చేపట్టిన సైనికచర్యతో పాకిస్తాన్‌ను తిరిగి లేవలేని స్థితికి అణచివేసిన వైనం, ఈ క్రమంలో త్రివిధ దళాల సమన్వయంతో వ్యవహరించ డం, మరోవైపు తన పటిష్టమైన దౌత్యంతో ప్రపంచ దేశాలను తనకు అనుకూలంగా మలచుకోవడం వంటి అంశాలు ఇప్పుడు భారత్‌ను అంతర్జాతీయ సమాజంలో అత్యున్నతస్థాయిలో నిలిపా యి. దేనికైనా కాలం రావాలన్నది ఒక సూక్తి. ఇప్పటివరకు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంతో నానా ఇబ్బందులు పడిన భారత్ ఇప్పుడు, ఆ దేశానికి 'ఈ పని ఎందుకు చేశామా?' అని బాధపడే స్థాయిలో బుద్ధి చెబుతోంది. ముఖ్యంగా 'సీమాంతర ఉగ్రవాదం'పై తాను నిరంతరం కొనసాగి స్తున్న పోరులో ప్రపంచ దేశాల మద్దతును పొందగలుగుతోంది. ఎందుకంటే ప్రస్తుతం యూరప్ మరియు ఇతర పాశ్చాత్య దేశాలు ఉగ్రవాదం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నాయి. దీంతో భారత్ చేస్తున్న పోరుకు వీటినుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది. కేవలం మతాన్ని నమ్ముకొని ఇస్లామిక్ దేశాల మద్దతు పొందాలని చూస్తున్న పాక్ యత్నాలు ఇప్పుడు సఫలం కావడంలేదు. మతం కంటే వాణిజ్యం అధికమన్న సత్యాన్ని గుర్తించడంతో అతిపెద్ద మార్కెట్‌గా వున్న భారత్‌ను కాదని అవి అడుగుముందుకేయలేని పరిస్థితి. ఇదే సమయంలో పాక్‌కు మద్దతివ్వడంవల్ల ఒరి గేది ఏమీలేదన్నది కూడా వాటికి బాగా తెలిసొచ్చింది. కాకపోతే ఆపరేషన్ సింధూర్ సమయంలో తుర్కియే, అజర్‌బైజాన్లు మాత్రం పాక్‌కు అండగా నిలిచాయి. ఇప్పుడు ఆ రెండు దేశాలు ప్రపంచంలో ఏకాకిగా మారక తప్పదు. నిజం చెప్పాలంటే గతంలో భారత్‌కు ప్రపంచ దేశాల్లో పలుకుబడి చాలా పరిమితంగానే వుండేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తి గా మారిపోయింది. దౌత్యవిధానాల్లో సమూల మార్పులు తీసుకొని రావడమే కాదు, గ్లోబల్ సౌత్‌కు నాయకురాలిగా తన ను తాను నిరూపించుకుంటోంది. ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌లో వుండే అభివృద్ధి చెందుతున్న దేశాల వాణిని వినిపించడంలో భారత్ ఎంతో సమర్థవంతంగా వ్యవహరి స్తోంది. జీ%-%20 అధ్యక్షురాలిగా, ఆఫ్రికన్ యూనియన్‌కు ఇందులో శాశ్వత సభ్యత్వం కల్పించి తన నాయకత్వ పటిమను నిరూపించుకుంది. జి%-%20 న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఆమోదించడం, భారత్ పేర్కొంటున్న ప్రస్తుతం ప్రపంచ ఎదుర్కొంటున్న సమస్యలకు సమానమైన ప్రాధాన్యతతో సమ్మిళిత పరిష్కారాలు సాధించాలన్న వాదనకు గట్టి మద్దతు లభించినట్లయింది. అంతేకాదు సుస్థిరాభివృద్ధి, ఉగ్రవాదానికి వ్యతిరేక పోరు, మౌలిక సదుపాయాల విస్తరణ, వాతావరణ మార్పు అంశాలపై ప్రపంచ దేశాలను ఏకతాటిమీదకు తీసుకొని రాగలిగింది. ఇటీవల జరిగిన పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ వేగంగా, తీవ్రస్థాయిలో స్పందించిన తీరు ప్రపంచాన్ని అబ్బురపరచింది. భారత్ సాంకేతిక పరిజ్ఞానం విషయంలో సాధించిన అద్భుతమైన ప్రగతి, సైనికచర్యల సందర్భంగా త్రివిధ దళాల మధ్య సమన్వయం ఎంతటి ఉత్తమ ఫలితాలి స్తాయన్న సత్యాన్ని ప్రపంచం గుర్తించింది. అంతేకాదు భారత్ వద్ద వున్న నాణ్యమైన మరియు బలమైన సాంకేతికతను ప్రపంచ దేశాలు విస్పష్టంగా గుర్తించాయి. ఒకవైపు ఆపరేషన్ సింధూర్‌ను నిర్వహిస్తూనే మరోవైపు ఐక్యరాజ్య సమితికి చెందిన ఆంక్షల కమిటీ, ఉగ్రవాద నిరోధక విభా గం, ఉగ్రవాద నిరోధక ఎగ్జిక్యూటివ్ డైరెక్టరేట్‌లతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను వివరించడం ద్వారా తగిన మద్దతును కూడగట్టగలిగింది. భారత భూభాగంలో దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ ఉగ్రవాదుల కార్యకలాపాలను యు.ఎన్.కు మరింత వివరంగా చెప్పి మద్దతు





కూడగట్టడానికి యత్నించింది. భారత విదేశాంగ శాఖ ఎప్పటికప్పు డు ఇచ్చిన వివరణలకు ప్రపంచ దేశాలు మద్దతునిచ్చాయి.

చురుకైన దౌత్యం, ప్రపంచ వేదికలపై చూపిన నాయకత్వ పటిమ, తన భద్రతకు సంబంధించినఅంశాలను ప్రపంచ దేశాలకు వివరించిన విధానం, ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మిత్రులను సంపాదించిపెట్టింది.

గత ప్రభుత్వాల కాలంలో భారత్ పలుకుబడి చాలా పరిమితంగానే వుండేది. మతం పేరుతో ఇస్లామిక్ దేశాలతో పాకిస్తాన్ సన్నిహిత సంబంధాలు నెరపడం, అణ్వస్త్రాలుకలిగిన ఏకైక ఇస్లామిక్ దేశంగా తనను తాను ప్రదర్శించుకున్న పాకిస్తాన్, ఆపరేషన్ సింధూర్ దెబ్బకు పూర్తిగా కుదేల్కైంది. ఇప్పుడు తాను అణ్వస్త్రదేశమని చెప్పుకోవడానికి కూడా ఏమీలేదు. కేవలం కొద్ది గంటల్లో పాకిస్తాన్‌కు చెందిన 1/3వ వంతు వైమానిక దళాన్ని భారత్ ధ్వంసం చేసింది. ఎఫ్%-%16, జె.ఎఫ్%-%17 యుద్ధ విమానాలను చూపి భయపెట్టిన పాక్‌కు ఇప్పుడు అవికూడా ధ్వంసం కావడంతో భారత్ సత్తా ఏంటో తెలిసొచ్చింది. భారత్ ఇంతటిస్థాయిలో రక్షణ మరియుసాంకేతిక రంగంలో అభివృద్ధి సాధిస్తుందని పాక్ ఎంతమాత్రం ఊహించలేదన్నది స్పష్టమైంది. అర్మీనియా ఓటమికి ఉపయోగపడిన తుర్కియే డ్రోన్లను ఉపయోగించి భారత్‌ను దెబ్బతీయాలనుకున్న పాక్ అతివిశ్వాసం నిండా ముంచింది. పాక్ ప్రయోగించిన అన్ని డ్రోన్‌లను కుప్పకూల్చ డంతో పాకిస్తాన్ అయోమయంలో పడగా, తుర్కియే అహంకారాన్ని అణచివేసినట్టయింది. ఇక చైనా ఆయుధాల సంగతి ఎంత తక్కువ చెబితే అంతమంచిది. అన్ని వందలకోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన రక్షణవ్యవస్థలు ఎందుకూ పనికిరానిరీతిలో భారత్ చేతిలో ధ్వంసం కావడం, పాకిస్తాన్‌ను హతాశురాలిని చేస్తే, చైనా ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచ దేశాలకు తెలిసొచ్చింది. ఒకరకంగా చెప్పాలంటే భారత్, చైనా, తుర్కియే దేశాలకు పాకిస్తాన్ ఒక ప్రయోగశాలగా మా రింది. తమ ఆయుధాలు, సాంకేతికత ఎట్లా పనిచేశాయో ఈ దేశాలు ఒక అంచనాకు రాగా, ఈ 'ప్రయోగాల' దెబ్బకు పాక్ ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఒక విఫలదేశంగా, ఉగ్రవాద ఉత్పత్తికేంద్రంగా, మతపిచ్చతో నిండిపోయిన దేశంగా తనకంటూ ఒక ముద్రను వేసుకుంది. భారత్ చేతిలో చావుదెబ్బలు తిని, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించిన దౌర్భాగ్యపు ఘనత దక్కించుకున్న దేశం కూడా పాకిస్తానే! కాల్పుల విరమణ జరగకపోతే ఈపాటికి తనకంటూ ఒక గు ర్తింపు లేని దయనీయస్థితికి పాక్ చేరుండేది.

తమపై దాడిచేసిన భారత్‌పై ప్రతీకారానికి అణ్వాయుధాలు ఇవ్వాలని ఒకవేళ మిగిలిన ఉగ్రవా దులు డిమాండ్ చేస్తే, కాదనే పరిస్థితి బహుశా పాకిస్తాన్‌కు వుండదు. దేశ రాజకీయ నాయక త్వం, సైన్యం అంతటి దుస్థితికి దిగజారిపోయాయి. రాజకీయ నాయకుల మాటలు సైన్యం వినదు, సైన్యంలో ఉన్నతాధికార్ల మాటలను దిగువస్థాయి అధికార్లు పట్టించుకోరు. ఎవరూ ఎవరి మాటా వినరు. ఇదీ ప్రస్తుత పాక్ దుస్థితి!

ఇవన్నీ ఒక ఎత్తయితే, ప్రస్తుతం సింధూనది నీరు నిలిచిపోవడంతో, దేశ ప్రజలు అల్లాడిపోయే పరిస్థితి ఏర్పడిరది. ఈ సమస్యను పరిష్కరించకపోతే దేశంలో తిరుగుబాటు రావడం ఖాయం. ఇప్పటికే నదీజలాల విషయంలో పంజాబ్, సింధ్ రాష్ట్రాల మధ్య తీవ్ర విభేదాలు కొనసాగుతు న్నాయి. సింధ్ ప్రజలు నీటికోసం తిరగబడుతున్నారు. బెలూచిస్తాన్ దాదాపు స్వాతంత్ర్యం ప్రక టించుకునే దశకు వచ్చేసింది. అసలు పాక్ సైన్యం ఖైబర్ ఫక్తూన్‌క్వా, బెలూచిస్తాన్లలో అడుగు పెట్టలేని దుస్థితి. ఈ ప్రాంతాల్లో పాక్ ప్రభుత్వ అధికారం చెల్లడంలేదు. ఇంతటి దుస్థితిని ఎదుర్కొంటూ, ఇంకా కశ్మీర్ పాట పాడటం, ఉగ్రవాదులను ఎగదోసి మారణకాండకు పాల్పడటం ద్వారా పాక్ ఇప్పటివరకు సాధించిందేమీ లేదు. ఇప్పుడు ఈ ఉగ్రవాదులే తనను మింగే స్థాయికిచేరుకున్నారు. మొత్తంమీద చెప్పాలంటే ఆపరేషన్ సింధూర్, పాక్‌ను అధఃపాతాళానికి తొక్కేస్తే, భారత్ సామ ర్థ్యం ఆకాశా న్నంటింది. ప్రపంచాన్నే తనవైపుకు తిప్పుకుంది. భవిష్యత్తులో చైనా తన వ్యూహాలను మార్చుకొని, కొత్త పంథా లో




భారత్‌ను ఇబ్బంది పెట్టడానికి యత్నించవచ్చు. ఇప్పటివరకు అమెరికా, రష్యా, చైనాలు బలీయమైన వ్యవస్థలుగా పేరును సుస్థిరం చేసుకున్న తరుణంలో, ఇప్పుడు భారత్ వాటిని తలదన్నే రీతిలో తన సామర్థ్యాన్ని నిరూపిం చుకోవడం, ముఖ్యంగా చైనాకు మింగుడుప డటంలేదు. తన ప్రాక్సీగా పాకిస్తాన్‌ను ప్రయోగిం చాలన్న ఆశలూ గల్లంతయ్యాయి. క మ్యూనికేషన్ రంగం ప్రపంచ వ్యాప్తంగా నలుమూలల విస్తరించిన నేపథ్యంలో పాతచింతకాయ పచ్చడి వంటి తప్పుడు వార్తలను ప్రసారం చేయడం వల్ల అభాసుపాలవడం తప్ప ఏవిధమైన ప్రయోజనం వుండబోదని స్పష్టమైంది. చైనా సాంకేతిక లసుగులు అర్థం చేసుకున్న అమెరికా మరింత కఠినంగా వ్యవహ రించవచ్చు. అయితే వాణిజ్యంలో మాత్రం పరస్పర లాబాలే ప్రాతిపదిక కనుక ఇందుకు మినహాయింపు ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. 'ఆధిపత్యం' అనేది మనం కోరుకుంటే రాదు... కేవలం 'సామర్థ్యం' వల్లనే వస్తుందనేది ఆపరేషన్ సింధూర్ ప్రపంచానికి వెల్లడించింది.



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 18-05-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 46 రూ॥ 6.00

# మందమతులు....మతిలేని కుసంస్కారులు!

# మన మహిళలను గౌరవించలేని దౌర్భాగ్యులు!






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888




## బీసీ.మహిళా మంత్రి సురేఖ అంటే అంత చిన్న చూపా!

- మంత్రి కొండా సురేఖ పై ట్రోల్ ను కాంగ్రెస్ నాయకులు ఖండించరా!
- ఆమెకు అండగా నిలవరా?
- మంత్రి కొండా సురేఖ కు ఇంగ్లీష్ రాకపోతే తప్పా!

- గతంలో బొడిగె శోభ విషయంలో కేసీఆర్ బుద్ధి హీనులను చెడుగుడు ఆడుకోలేదా?
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని గౌరవం కేసీఆర్ కాపాడలేదా!

- అందరికీ ఇంగ్లీష్ రావాలని రూల్ వుందా?
- తెలంగాణలో తెలుగు తెలిస్తే చాలు!
- తెలుగులో మాట్లాడడం వస్తే చాలు.

- ప్రజా సేవ చేసే వారికి ఇంగ్లీష్‌తో పని లేదు
- ప్రజా సమస్యలు తెలిస్తే చాలు
- ప్రజలకు మేలైన, మెరుగైన సేవలందిస్తే చాలు



## మీడియాలో సోకాల్డ్ సీనియర్లలో ఎంత మందికి ఇంగ్లీష్ వచ్చు!




- అక్షర దోషాలు లేకుండా తెలుగు కూడా రాయలేని వాళ్లే ఎక్కువ!
- పెద్ద మీడియా వీడియోలకు థంబ్ నెయిల్స్‌లో అన్నీ తప్పులే!
- అక్షరం ముక్క రాని వాళ్లు కూడా మీడియా పెద్దలు కావడం లేదా!
- మీడియాలో మిడిమిడి జ్ఞానం వున్న వాళ్లు మంత్రి సురేఖను విమర్శిస్తారా!
- మీడియాలో వున్నంత మాత్రాన అందరూ మేధావులు కాదు.

హైదరాబాద్,నేటిధాత్రి:

విమర్శకు వివాదానికి తేడా వుంటుంది. ప్రతి విషయాన్ని విమర్శించొచ్చు. కాని ప్రతి విషయాన్ని వివాదం చేయొద్దు. కాని సోషల్ మీడియా యుగంలో ఏది నిజమో! ఏది అబద్ధమో!! తెలుసుకోకుండానే అన్ని విషయాల మీద వివాదాలు ముసురుకుంటున్నాయి. ఎవరు ఏం మాట్లాడినా తప్పులు తీస్తున్నారు. తప్పులు దొర్లితే ఎవరైనా, ఏద్కైనా మాట్లాడొచ్చు. కాని రంధ్రాన్వేషణ చేయాల్సిన అవసరం లేకుండానే సోషల్ మీడియా మూలంగా వివాదాలు ఉధృతమౌతున్నాయి. ఒక రకంగా నాయకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నాయకులు ఎంత చిత్తశుద్ధితో మాట్లాడినా పెడర్థాలు తీసున్నారు. వివాదాలకు కేంద్రం చేస్తున్నారు. అదే ఇప్పుడు ఇబ్బందికరమైనపోయింది. ప్రజలు కూడా ఏది నిజం? ఏది అబద్ధం అని తెలుసుకునే ఆలోచన చేయడం లేదు. అబద్ధం అంత అందగా అల్లుతున్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన ఓ వ్యాఖ్యలో పరమార్థం పక్కన పడేశారు. ఆమె గొప్పదనం మరుగున పడేశారు. సమాజం కోసం ఆమె చెప్పిన మాటలను వక్రీకరించారు. గతంలో పనులు విషయంలో జరిగిన వాటిని ఆమె ఉటంకించారు. కాని ప్రజా ప్రభుత్వంలో అలాంటివి లేవని, నిజాయితీ వుందని ఆమె మాటల్లోని అంతరార్థం. కాని ఆమె మాటలను పూర్తిగా వక్రీకరించారు. మంత్రులు తప్పులు చేస్తున్నారన్న భావన వచ్చేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అది తప్పని వారికి కూడా తెలుసు. కాని ప్రజలు అబద్ధాలను వెంటనే నమ్మేస్తారు. అది అబద్ధమని తెలిసే లోపు కొంత డ్యామేజీ జరిగిపోతూనే వుంటుంది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ విషయంలో పనిగట్టుకొని ఆమె రాజకీయ ప్రత్యర్థులు, వ్యతిరేకులు ఇలాంటివి లేనిపోనివి సృష్టిస్తున్నారు. ఆమె రాజకీయ జీవితాన్ని పలుచన చేయాలని చూస్తున్నారు. కాని ఆమె రాజకీయ అనుభవం ఎంతో ఉన్నతమైంది. గొప్పది కూడా...మా అనుకునే వారిని ఎంత గా కడుపులో పెట్టుకొని కొన్ని వేల మందిని చూసుకున్నారు. కొండా దంపలులు ఎంతో మందికి రాజకీయ భవిష్యత్తునిచ్చారు. ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. వారి జీవితంలో పోరాటమే తప్ప, ఆరాటం ఎక్కడా కనిపించదు. అలాంటి కొండా కుటుంబం మీద ఇటీవల పనిగట్టుకొని కొంత మంది సాగిస్తున్న అసత్య ప్రచారం వల్ల వారికి వచ్చే నష్టమేమీ లేదు. కాని ప్రజల్లో కొండా దంపతులను పలుచన చేసి శునకానందం పొందాలని చూస్తున్నారు. ఇక ఇటీవల జరిగిన ప్రపంచ సుందరి పోటీలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖకు ఇంగ్లీషు రాదంటూ రాద్ధాంతం చేశారు. కాని దేశబాషలందు తెలుగు లెస్స అని చెప్పిన మంత్రి కొండా సురేఖ మాటలను బుద్ధిమాంద్యం కలిగిన కొన్ని మీడియా సంస్థలు హేళన చేశారు. తెలంగాణలో వున్న వారికి తెలుసు వస్తే చాలు. ఇంగ్లీషు రావాల్సిన అసవరం లేదు. కొండా సురేఖ అదికారి కాదు. ఆమె పాలకురాలు. ప్రజా ప్రతినిధి. ప్రజా సేవలో వున్న నాయకురాలు. అలాంటి మంత్రికి ఇంగ్లీష్ రాదంటూ కొన్ని మీడియా సంస్థలు పనిగట్టుకొని పనికి రాని ప్రచారం చేశాయి. కొండా సురేఖ ఉన్నత విద్యావంతురాలు. మన దేశంలో ఎంత ఉన్నత విద్యావంతుల్కైనా సరే చాలా మందికి ఇంగ్లీష్‌ను స్పష్టంగా మాట్లాడడం ఇప్పటికీ రాదు. ఇంగ్లీష్ అనేది ఒక బాష. ఐఏఎస్‌లు చదువుకున్న వారు కూడా ఇంటర్వ్యూలలో తమ ప్రాంతీయ భాషల్లోనే పరీక్షలు రాస్తారు. ఇంటర్యూలు కూడా పూర్తిచేస్తారు. తర్వాత ఇంగ్లీష్ భాషను నేర్చుకుంటారు. ఆ మాత్రం తెలియని అజ్ఞానులంతా మీడియాలో చేరుతున్నారు. మంత్రి కొండా సురేఖను ట్రోల్ చేస్తున్న మీడియా సంస్థల అధినేతలు, అందులో పనిచేసే జర్నలిస్టులెవరికీ ఇంగ్లీష్ పరిజ్ఞానం వుండదు. ఎవరికీ సరైన ఇంగ్లీష్ రాదు. కేవలం మీడియా వుందన్న అహంతో పెద్ద మీడియా సంస్థలు కూడా తప్పుడు వార్తలు సృష్టించడం గొప్ప అనుకుంటున్నారు. ప్రపంచంలో ఇంగ్లీష్ ఒక్కటే అందరూ అనుకరించరు. అనుసరించరు. అనేక దేశాలు తమ మాతృబాషనే గుర్తిస్తారు. చైనా లాంటి దేశంలో ఇంగ్లీష్‌ను ఎవరూ వాడరు. వారి ఇంటర్నెట్ సౌకర్యం కూడా చైనీస్‌లోనే వుంటుంది. స్పెయిన్‌లో స్పానిష్‌నే వాడతారు. మనం ఇంగ్లీష్ అనుకొని మోసపోతున్న అనేక పదాలు, లాటిన్ బాషకు సంబందించినవి. ప్రపచంంలోని ఏ దేశానికి ఆ దేశానికి సంబందించిన బాషలే అదికార బాషలు. మనదేశంలోనే సుమారు కొన్ని వందల బాషలున్నాయి. మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో తమిళ్ తప్ప మరో బాష వారు మాట్లాడరు. తమిళనాడుకు చెందిన ఎంపిలు పార్లమెంటులో కూడా తమిళ్‌లోనే ప్రశ్నిస్తారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా తమిళంలోనే వారు మాట్లాడతారు. జాతీయ అంతర్జాతీయ వేదికలమీద కూడా వారి మాతృబాషలోనే మాట్లాడతారు. ఈ మాత్రం పరిజ్ఞానం లేని కొన్ని మీడియా సంస్థలు మంత్రి కొండా సురేఖపై లేనిపోని వివాదాలు సృష్టించాలనుకోవడం వారి వెలం వెర్రి తనానికి పరాకాష్ట అని చప్పాలి. నిజం చెప్పాలంటే వార్తలు ప్రసారం చేసిన, చర్చలు ఏర్పాటు చేసిన మీడియా సంస్థలు మంత్రి కొండా సురేఖకు బే షరతుగా క్షమాపణ చెప్పాలి. గతంలో ఇదే మీడియా బిఆర్ఎస్ హాయాంలో ఎమ్మెల్యేలపై లేనిపోని చులకన వ్యాఖ్యలు చేసినప్పుడు కేసిఆర్ ఎంతో బలంగా వారికి మద్దతు పలికారు. ఎమ్మెల్యేలకు అండగా నిలిచారు. తప్పుడు వార్తలు ప్రసారం చేసిన మీడియాను తెలంగాణలో బ్యాన్ చేశారు. తెలంగాణ ప్రజా ప్రతినిదులపై లేనిపోని వార్తలు రాసి, రాద్ధాంతాలు సృష్టిస్తే బాగుండదని హెచ్చరించారు. రెండు ప్రధాన మీడియా సంస్థలను తెలంగాణలో ప్రసారాలు నిలిపివేశారు. ఆ సమయంలో బొడిగేశోభ శాసనసభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో కాస్త తడబడ్డారు. ఒకానొక సమయంలో మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి అసెంబ్లీలో తెలంగాణలో నిత్యం వాడుకునే ఒక మాటను అనడాన్ని తప్పు పడితే కేసిఆర్ వివరణ ఇచ్చారు. తెలంగాణలో వ్యవహారిక బాషలోని పదాన్ని జగదీశ్వరరెడ్డి అనడం పెద్ద పొరపాటు కాదని సమర్థించారు. కాని రెండు రోజులుగా మంత్రికొండా సురేఖపై మీడియాలో వస్తున్న వార్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు స్పందించడం లేదు. ఆమెకు ఎందుకు అండగా నిలవడం లేదు. మీడియాను ఎందుకు హెచ్చరించడం లేదు. తప్పుడు కథనాలు వేయొద్దని ఎందుకు సూచించడం లేదు. ఆమెకు సపోర్టు చేయడానికి కూడా కాంగ్రెస్ నాయకులకు మనసు రావడం లేదా? ఆ మధ్య మరో మహిళా మంత్రి సీతక్కకు కూడా ఇదే విధంగా నిండు అసెంబ్లీలో అవమానం జరిగింది. అప్పుడు కూడా ఏనాయకుడు స్పందించలేదు. ఒక్క నేటి దాత్రి మాత్రమే ఆ రోజు అందరికన్నా ముందుగా స్పందించింది. ఏంఐఎంకు చెందిన ఎమ్మెల్యే మంత్రి సీతక్కకు హిందీ రాదంటూ చేసిన వ్యాఖ్యలపై నేటిదాత్రి అక్షర సమరం సాగించింది. మంత్రి సీతక్కకు ఎంఐఎం. క్షమాపణ చెప్పేదాకా పోరాటం చేసింది. ఇప్పుడు మీడియాలోని ఓ వర్గం మంత్రి కొండా సురేఖకు ఇంగ్లీష్ రాదంటూ లేనిపోని రాద్ధాంతం చేస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో ఎంత మంది ముఖ్యమంత్రులకు ఇంగ్లీష్ వచ్చింది? తెలంగాణకు చెందిన చెన్నారెడ్డికి తప్పకి ఏ ముఖ్యమంత్రికి పెద్దగా ఇంగ్లీష్ పరిజ్ఞానం లేదు. ముఖ్యమంత్రిగా పనిచేసిన టి. అంజయ్య ఎంతో గొప్ప ముఖ్యమంత్రిగా పేరు పొందారు. కార్మిక పక్ష పాతిగా కీర్తిని పొందారు. అలాంటిది మంత్రి కొండా సురేఖకు ఇంగ్లీష్ రాకపోవడం ఏదో నేరమైనట్లు, వెకలి వార్తలు రాస్తున్నారు. ఇలాంటి వార్తలు మీడియా సమాజానికే తలవంపులుతెస్తాయి. ఇక మంత్రి కొండాసురేఖ అనని మాటలను కూడా తీసుకొచ్చి ప్రసారం చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా ఏం చేస్తున్నారు. మీడియాకు ఇంత విచ్చలవిడితనం మంచిది కాదు. మంత్రి కొండా సురేఖ మాట్లాడిన మాటల్లో మంచిని వెతికే ఓపిక లేని వాళ్లు అబద్ధాలు సృష్టించారు. పారిశ్రామిక వేత్తలను కూడా ప్రజా సేవ చేయమని మంత్రి చెప్పారు. ప్రజలకు ఉపయోపగపడే మంచి పనులు చేయాలని కోరారు. అప్పుడు తాము ఎంతో సంతోషిస్తామని గొప్ప మాట చెప్పారు. కాని ఆ మంచిని వదిలేసి, కమీషన్ గురించి వార్తలు రాసి మంత్రిని తక్కువ చేయాలనుకుంటే కుదరదు. మీడియాలో వచ్చే ప్రతి వార్తకు స్పందించాల్సి వస్తే రాజకీయాల్లో ఒక్క నాయకడు కూడా మిగలరు. ఏ ఒక్కరు రాజకీయాలు చేయలేరు. ప్రజా సేవకు ఎవరూ ముందుకు రాదు. మీడియా అంటే ప్రజాసేవ కాదు. ప్రజాసేవ చేసేవారికి ప్రజల కష్టాలు తెలియజేసే వారధిగా వుండాలి. ప్రజల మేలుకోసం పనిచేయాలి. అంతే తప్ప ప్రజా సేవ చేసేవారిపై లేనిపోని వార్తలు రాస్తూ పోతే, ప్రజలకు మీడియానే తీరని అన్యాయం చేసినట్లౌవుంది.

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

## ముగ్గురు అపోలో ఫార్మసీ ఉద్యోగులు దుర్మరణం





దేస్క్, నేటిధాత్రి:
ఏపీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. కాకినాడ జిల్లా తుని వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు చనిపోగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు రాజమహేంద్రవరం అపోలో ఫార్మసీ ఉద్యోగులుగా పోలీసులు గుర్తించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 'గోపన్ పల్లి చెరువుకు.. చుక్క నీరు ఇవ్వలేదు'





దేవరకద్ర, నేటిధాత్రి
మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామ రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి రైతులకు శనివారం జీనుగ విత్తనాలు, సబ్సిడీ స్ప్రింక్లర్ పైపులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి.. గోపన్ పల్లి సమీపం మీదుగా వెళుతున్న.. గోపన్ పల్లి చెరువుకు చుక్క నీరు ఇవ్వలేదని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పైపులను, విత్తనాలను ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే అనేక సబ్సిడీ పథకాలు ప్రవేశపెట్టి రైతులకు అందజేశామన్నారు. తమది రైతుల ప్రభుత్వమన్నారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పాడిన పాటే మళ్లీమళ్లీ

# భారత్‌పై ట్రంప్ అసత్య ప్రచారం

దేస్క్, నేటిధాత్రి:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీరో టారిఫ్‌ల విషయంలో పాడిందే పాడుతున్నారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకొబోయే పలు రకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని మరోసారి వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ నుంచి పదేపదే జీరో టారిఫ్‌ల ప్రస్తావన రావడం చర్చనీయాంశమైంది. తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను లక్ష్యంగా చేసుకొని మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటని ఆరోపించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 100 శాతం తగ్గించడానికి భారత్ ఇప్పటికే అంగీకరించిందని వ్యాఖ్యానించారు. మరోవైపు భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి తొందరలేదని, తమతో ఒప్పందం కుదుర్చుకునేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఇదిలావుంటే ట్రంప్ వ్యాఖ్యలపై ఇప్పటికే జైశంకర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అవి సంక్లిష్ట చర్చలని, ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునే వరకు చర్చలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలని, అది జరిగేవరకు దాని గురించి ప్రకటన చేయడం తొందరపాటే అవుతుందని ట్రంప్ పేరును ప్రస్తావించకుండా సెటైర్ వేశారు. అయినా ట్రంప్ మళ్లీ జీరో టారిఫ్ ప్రస్తావన తీసుకొచ్చారు.

## సాయి నగర్ లో ఇండ్ల మధ్య మద్యం షాపు



♦ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
♦ నేడు విచారణకు రానున్న ఐఏఎస్ అధికారి

తిరుపతి(నేటి ధాత్రి):తిరుపతి రూరల్ సాయి నగర్ పంచాయతీ జయ నగర్ లో నివాసాల మధ్య మద్యం దుకాణాన్ని నడపడానికి వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజానీకం ఉద్యమం చేస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో కోర్టుకు వెళ్లిన మద్యం దుకాణం యజమాని మూడు వారాలు స్టే ఇచ్చారు ఆ తర్వాత మూడు నెలలు గడుస్తున్నప్పటికీ మద్యం దుకాణం తొలగించకపోవడాన్ని స్థానిక ప్రజలు సర్పంచ్ డివి రమణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిపంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. దీంతో ప్రభుత్వం గ్రూపు 1 అధికారిని నియమిస్తూ విచారణకు ఆదేశించింది. (17. 05. 2025) శనివారం ఉదయం 11. 30 గంటలకు సాయి నగర్ లోని జయనగర్ కు ఎంక్వయిరీ కి రానున్నారు. మీడియా మిత్రులు విచ్చేసి స్థానిక ప్రజలకు అండగా నిలువ గలరని ఆయన పిలుపు నిచ్చారు..

## కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పోలోజ్ సంతోష్ ఎన్నిక



చిట్యాల, నేటిధాత్రి:జూకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు భూపాలపల్లి అభివృద్ధి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు అలాగే మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆదేశాల మేరకు నూతనకాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామశాఖలిఅధ్యక్షుడిగా: పోలోజు సంతోష్ ప్రధానకార్యదర్శిగా: ముష్కే నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గా: బుస్సరవి ఉపాధ్యక్షుడిగా: బోయిని రవి, మేకల ఐలయ్య సహాయకార్యదర్శిగా: కురిమిళ్ళ ప్రసాద్ కోశాధికారిగా: భయగాని రాజు కార్యవర్గ సభ్యులుగా: నల్ల ధర్మారెడ్డి, బయగానిలి రమేష్,మంగళంపల్లి శ్రీనివాస్, మొలుగురి రమేష్,ఆవంచ. సదానందం, ఎలమాద్రి భద్రయ్య, ఎనుమల్ల రాములు, డబ్బాల మహేందర్, బయగాని సదానందం, నూనె సురేందర్ గా ఎన్నుకోవడం జరిగింది.

## శ్రీసోమేశ్వర ఆలయానికి రెండు వెండి కలశములు సమర్పించిన భక్తుడు



పాలకుర్తి, నేటిధాత్రి
శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి రెండు వెండి కలశములు (చెంబులు) భక్తుడు శుక్రవారం సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారి పూజా కార్యక్రమాల్లో వినియోగించడానికి వరంగల్ కు చెందిన భక్తుడు అనంతుల రవికుమార్-స్వప్న కుటుంబ సభ్యులు రూ 1,35,000 విలువైన సోమేశ్వర స్వామికి 511గ్రాముల 500మిల్లి గ్రాముల వెండి కలశం, లక్ష్మీ నరసింహ స్వామికి 523 కేజీల 981 గ్రాముల మిశ్రమ వెండి తో తయారు 511.035 మిల్లి గ్రాముల వెండి కలశం ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నూతన సీఐ కి శుభాకాంక్షలు తెలిపిన దేశిని కోటి బృందం



జమ్మికుంట :నేటిధాత్రి
జమ్మికుంట పట్టణ సిఐ గా బాధ్యతలు తీసుకున్న రామకృష్ణ సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దేశిని స్వప్న కోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారెపల్లి బిక్షపతి, దేశిని రాధా సదానందం ఎలగందుల స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేతా రమేష్, పొన్నగంటి సారంగం, కుదాడి రాజయ్య, బుల్లి పూలమ్మ మొగిలి,దిడ్డి రామ్మోహన్,రావికంటి రాజు,తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపినారు.

## సీఎంఆర్ చెక్కు అందజేత



రామాయంపేట, నేటిధాత్రి రామయంపేట కాట్రియాల గ్రామానికి చెందిన గొల్ల అంజయ్య కు వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అంజయ్యకు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది నిరుపేదలకు ఒక వరం అని, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని వారు అన్నాను. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందిస్తు నిరుపేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గారికి కాట్రియాల గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారుడు అంజయ్య కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,నాయకులు చింతం సత్యం,కొప్పుల హనుమండ్లు,కుమార్,లింగం,బాలయ్య,కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి



తిరుపతి(నేటి ధాత్రి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ నినాదంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతలను తగ్గించేలా మొక్కలు నాటడం, చలివేంద్రాలు ఏర్పాటు, పశు పక్ష్యాదుల కొరకు నీటి తొట్టెల ఏర్పాటు, పారిశుద్ధ్య కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టోపీలను అందజేశారు. ప్రజలు, ఉద్యోగులు అందరూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో భాగంగా నాలుగు నెలల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఈ నెల బీట్ ద హీట్ నినాదంతో ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగేలా పాల కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. వేడి పెరగకుండా మొక్కలు నాటడం,రూఫ్ టాప్ గార్డెనింగ్ తదితర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు. నగరంలో ఎండ వేడిమి నుండి రక్షణ పొందేలా మరిన్ని కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నామని అన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ మునికృష్ణ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. వాతావ రణ సమతుల్యత దెబ్బ తినకుండా మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, కార్పొరేటర్లు అన్నా అనిత, రేవతి, ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.






## 'కక్షలు..దుర్మార్గాలు.. దౌర్జన్యాలు చేయం'



▸▸ షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
▸▸ ఎమ్మెల్యే శంకర్ పై పూల వర్షం కురిపించిన గ్రామస్తులు.
▸▸ 37 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు - శంకుస్థాపన కార్యక్రమాలు

షాద్ నగర్, నేటిధాత్రి
ఉమ్మడి మహబూబ్ నగర్.. ప్రస్తుత రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో ఇలాంటి రాజకీయాలు, కక్షలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు చేయమని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలబడుతుందని వారి యోగక్షేమాలు చూస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో మంజూరైన 37 ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే శంకర్ తదితర శ్రేణులకు భారీ స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే శంకర్ ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ఉన్నంత సేపు ఆయనపై అభిమానులు పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా అట్టహాసంగా గ్రామస్తులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు పోసి పునాదులు తీశారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ఇలాంటి కక్షలు దుర్మారాలు దౌర్జన్యాలకు పాల్పడనని ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని గత పాలకులు గ్రామంలో ఏమేం చేశారు ఎన్ని దౌర్జన్యాలు చేశారు అందరికీ తెలుసని వారి పేర్లు తీయదలుచుకోలేదని మీడియా ముఖంగా శంకర్ అన్నారు. ఒక ఎమ్మెల్యేగా నా బాధ్యతను నేను సక్రమంగా నెరవేర్చుతానని భరోసా ఇచ్చారు. గ్రామానికి చెందిన వై యాదయ్య యాదవ్ ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులకు ఎల్లవేళలా అండగా నిలుస్తారని ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## కొనుగోలు వేగవంతం చేయాలి

✹ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతిజి



నిజాంపేట, నేటిధాత్రి
అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు వేగవంతం చేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్, నంద గోకుల్, చల్మెడ గ్రామాల్లో సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలన్నారు. టార్పోలిన్లు అందుబాటులో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు బురాని మంగ, బురాని వాణి, రైతులు అదే స్వామి, ఊడేపు రాజయ్య, కూడవెల్లి చంద్రం తదితరులు ఉన్నారు.

# ములుగు జిల్లా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తిరంగ యాత్ర



**ములుగు టౌన్ నేటిధాత్రి**

ఈ రోజు ములుగు జిల్లా రాయల్ ప్లాజా లో జరిగిన సమావేశంలో ములుగు జిల్లా తిరంగా యాత్ర కన్వీనర్ భూక్యా జవహర్ లాల్ గారి ఆధ్వర్యంలో జరిగిన తిరంగా యాత్ర ప్రజాసంఘాల నాయకులు,రాజకీయాలకు అతీతంగా జరిగిన తిరంగ యాత్ర సమాయాత్త సమావేశం ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల,రాజకీయనాయకులు మాట్లాడుతూ దేశం కోసం మనం అనే విధంగా దేశ రక్షణ కోసం అహర్నిశలు కష్టపడే దేశం కోసం తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టుబెట్టి దేశ గర్వపడే రీతిలో పాకిస్తాన్ పై పోరాటం చేసిన సైనికులకు అండ గా మనమందరం ఉండాలని అలాగే విధి నిర్వహణలో వీర మరణం పొందిన సైనికుల గౌరవార్థం వారిని స్మరించుకొంటూ దేశ భక్తిని చాటే కార్యక్రమం ఈ తిరంగా యాత్ర అన్నారు. భారత పరాక్రమానికి ప్రతీక 'ఆపరేషన్ సిందూర్' అ వీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనన చేసుకుంటూ ములుగు జిల్లా కేంద్రంలో20 మే 2025 మంగళవారం నాడు సాయంత్రం 5:00 గంటలకు తిరుమల టాకీస్ నుండి మెయిన్ రోడ్ త్రివర్ణ శక్తిని చాటుతూ సాగే ఈ తిరంగా ర్యాలీ కి ములుగు జిల్లా ప్రజలు,వివిధ కుల సంఘాలు, విద్యార్థులు ఉద్యోగులు,అందరు స్వచ్ఛందంగా భాగ్యతగా విధిగా పాల్గొని తిరంగా యాత్ర ను విజయవంతం చేయాలి ఈ కార్యక్రమానికి, వ్యాపారస్తులు,మహిళా సంఘాలు, ఉద్యోగులు,వివిధ కుల సంఘాలు,విద్యార్థులు,దేవాలయాల కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు, భవాని దీక్షాపరులు, హనుమాన్ దీక్షాపరులు, శివ దీక్షాపరులు, వినాయక, శరన్నవరాత్రుల మండపాల నిర్వాహకులు, సమస్త హిందూ బంధువులు అందరూ ఈ తిరంగా యాత్రలో పాల్గొనడం మన కర్తవ్యం.ఓపాల్గొని తిరంగా యాత్ర ను వివిధ సంఘాలు,రాజకీయ నాయకులు పూర్తి మద్దతు ఇస్తూ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరికొండ బలరాం, చింతలపూడి భాస్కర్ రెడ్డి, పింగిలి నాగరాజు, దుబాసి రమేష్,గోవింద్ నాయక్, పిట్టల మధు, రమేష్, సుబ్బారెడ్డి,కొండే సాంబశివుడు,గాదం కుమార్, రాహుల్ నాయక్, శీలమంతుల రవీంద్ర చారి,అగ్గి శీను, శేషాచారి, రఘువీర్, దొంత రెడ్డి వాసుదేవ రెడ్డి,ఏలూరి వెంకటనారాయణ రెడ్డి, ఎల్లుత్తుర్తి శ్రీహరి, జినుకల క్రిష్టాకర్ రావ్, రాయంచు నాగరాజు, ముంజాల బిక్షపతి,గంగిశెట్టి రాజ్ కుమార్,రవీందర్ రెడ్డి, హమాలి రాజు, తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పరకాల, నేటిధాత్రి**

కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు పరకాల క్లస్టర్ పరిధిలోని పరకాల, మాదారం,మల్లక్కపేట గ్రామాలకు చెందిన పట్టా బుక్కు ఉన్న ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పరకాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి(ఏఈవో) ఎం.శైలజ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు, సబ్సిడీలు,బీమా వంటివి ఈ గుర్తింపు కార్డు ద్వారా సులభంగా అందు తాయని,అకస్మికంగా వచ్చే ప్రకృతి విపత్తులు,ఇతర అత్యవసర పరిస్థితులలో సహాయం పొందడానికి ఇది ఉపయోగపడుతుందని,ప్రభుత్వం అమలు చేసే వ్యవసాయ పథకాలకు ఈ గుర్తిం




పు కార్డు ఆధారంగా రైతులకు సాయం అందజేస్తారని అన్నారు.

# ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన అధ్యక్షుడిగా గందె వెంకటేశ్వర్లు

**▶▶అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేస్తా-గందె వెంకటేశ్వర్లు**

**పరకాల, నేటిధాత్రి**

ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ను,ప్రధాన కార్యదర్శిగా నవత ట్రేడర్స్ శివాజీ,కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నా మీద నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లు కి ఎల్లవేళల రుణపడి ఉంటు పరకాల పట్టణ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నాతోటి వ్యాపారస్తులకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

# పురుగు మందుల చట్టంపై అవగాహన



**▶▶మండల వ్యవసాయ అధికా పి సురేందర్ రెడ్డి**

**మొగుళ్ళపల్లి నేటిదాత్రి**

మొగుళ్ళపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన విత్తన, ఎరువుల మరియు పురుగు మందుల విక్రయదారులకు(డీలర్లకు) రైతు వేదిక మొగుళ్ళపల్లి లో విత్తన, ఎరువుల మరియు పురుగు మందుల చట్టాలపై అవగాహన/ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఈ క్రింద సూచించబడిన చట్టలకు లోబడి విక్రయాలు జరపవాల్సిందిగా కోరడమైనది, లేని ఎడల సదరు చట్టలలో పొందపరిచిన నియమాలనుసారంగా చట్టరీత్యా చర్యలు తీసుకొనబడుతాయని. డీలర్లు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలి మరియు అందరికి కనిపించే విధముగా ఎదురుగాపెట్టాలి. లైసెన్సు లేకుండా విత్తనాలు గాని, ఎరువులు గాని మరియు పురుగు మందులు అమ్మకం చేయరాదు. డీలర్ యొక్క షాప్ పేరు, ఇంటి/డోర్ నెంబర్ మరియు ఇతర వివరాలు పేయింట్ తో రాయాలి స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు బుక్కులపై వ్యవసాయ అధికారితో సర్టిపై చేయించుకోవాలి. డీలర్లు తప్పనిసరిగా మరియు విధిగా రైతు కొనుగోలు చేసిన సరుకులకు బిల్లులు/రశీదు ఇవ్వాలి. బిల్లులపై తప్పనిసరిగా డీలర్ యొక్క లైసెన్సు నెంబర్ వేయాలి. కంపనీల నుండి వచ్చే సరుకులకు ఇన్వాయిస్ లేనిదే అమ్మకాల స్థలంలో లేదా గోదాముల్లో దింసుకోనరాదు. బిల్లు మరియు డి.సి.లు లేనిదే స్టాక్ సరఫరా చేయరాదు. స్టాక్ బోర్డు అందరికి కనిపించే విధముగా ఎదురుగాపెట్టాలి, రోజువారీగా నిల్వల వివరాలు స్టాక్ బోర్డుపై రాయాలి. బ్లాక్ మార్కెటింగ్, ఎక్కువ ఏం.ఆర్.పి కి అమ్మినచో లైసెన్సు రద్దుపరచబడును. లైసెన్సు లో పేర్కొన్న గోడౌన్లో మాత్రమే సరుకును నిల్వ చేయాలి లేని ఎడల అనధికారికంగా పేర్కొని స్వాధీనం చేసుకోవడం/సీజ్ చేయడం జరుగుతుంది. సరుకు లెక్కపెట్టే విధముగా నిల్వచేయాలి. డీలర్లు తామ యొక్క లైసెన్సు గడువు మీరినట్లైతే ఎటువంటి అమ్మకాలు జరపరాదు. డీలర్లు సరుకులను ఫ్యాకెట్ రూపంలో మాత్రమే అమ్మకం చేయాలి, లూసుగా అమ్మకం జరపరాదు. లైసెన్సులో పేర్కొన్న అడ్రెస్ లో మాత్రమే అమ్మకంగాని, నిల్వలుగాని చేయాలి. డీలర్లు చట్టంలో పొందపరిచిన విధముగా రికార్డు , రిజిస్టర్లు ,బిల్లులు విధిగా పాటించాలి. స్థానిక మండల వ్యవసాయ అధికారి, పి. సురేందర్ రెడ్డి మరియు. అలాగే అన్ని గ్రామాల డీలర్లు, %గాజుగా% లు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు

# రైల్వే ఓవర్ బ్రిడ్జి పేరు దివంత నేత మొహమ్మద్ పరిదోద్దీన్ పెట్టాలి



**జహీరాబాద్ నేటిధాత్రి:**

జహీరాబాద్ పట్టణంలోని రైల్వేగేటు వద్ద కోట్లతో రెండు వరుసలతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులకు 2018 ఆగస్టు 30న ఎంపీ బీబీ పాటిల్, అప్పటి ఎమ్మెల్సీ మహ్మద్ పరీదుద్దీన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. వికారాబాద్-పర్లివైజ్యనాథ్ రైలు మార్గం జహీరాబాద్ పట్టణం మీదుగా వెళుతుంది. సికింద్రాబాద్, నాందేడ్, పూర్ణ, షిర్డీ, బెంగుళూరు, తిరుపతి, కాకినాడ రైళ్లు రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో రైలు వచ్చిన ప్రతిసారి గేటు పడటంతో వాహనదారులకు కష్టాలు తప్పడం రైల్వేగేటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ను ప్రారంభం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని మొహమ్మద్ పరిదోద్దీన్ పేరు పెట్టాలని ఝరాసంగం మండల యువ నాయకులు మొహమ్మద్ సద్దాం హుస్సేన్ చెప్పారు ఎందుకంటే మాజీ దివంత నేత మొహమ్మద్ ఫరిద్రుద్దీన్ జహీరాబాద్ కు చేసిన సేవలు అందించిన ప్రజలలో జ్ఞాపకాలు ఉంటాయని తెలిపారు ప్రతి ఒక్క ప్రజలకు కుల మతాలు లేకుండా జ్ఞాపకం గా ఉండే అందుబాటులో ఉంటూ సేవలందించారు అందు గురించి ఒక జ్ఞాపకం ఉండే రైల్వే ఓవర్ బ్రిడ్జి ను అతని పేరు పెట్టాలని యువ నాయకులు కోరారు.

# కొండూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**➤మేధా చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర స్థాయి ఎగ్జామ్ లో సెలెక్ట్ అయిన కొండూరు విద్యార్థులు.**

**రాయపర్తి, నేటిధాత్రి**

మేధా చారిటబుల్ ట్రస్ట్ టాలెంట్ టెస్ట్ లో జెడ్ పి హెచ్ ఎస్ కొండూరు పాఠశాల విద్యార్థులు గంకిడి సాయి వర్ధన్, బొబ్బల వర్షిత్ రెడ్డి లు సెలెక్ట్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత తెలియజేశారు. వీరికి శ్రీ మేధా ట్రస్ట్ నుండి సుమారు మూడు నుండి నాలుగు లక్షల విలువైన రెండు సంవత్సరాల ఉచిత విద్యను ప్రఖ్యాత నారాయణ, శ్రీ చైతన్య కాలేజిలలో అందిస్తారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు రామిరెడ్డి, ఆచార్యులు, సత్యనారాయణ, రఘు, నాగరాజు, వెంకటరమణ, శ్యాంసుందర్, అనిత



రాణి, శ్రీదేవి, బోజ్య నాయక్ , స్వామి, అమర స్వర్ణ ,శివకృష్ణ అభినందించారు.

# పార్టీ సంస్థాగత ఎన్నికల్లో ఆధిపత్యం కోసం ఆరాటం

- ●పోటా పోటీగా ఒకే గ్రామంలో రెండు కమిటీలు
- ●ఎమ్మెల్యే గండ్ర స్పందించకపోతే మండలంలో పార్టీ రెండుగా చీలిపోయే ప్రమాదం

**మొగుళ్ళపల్లి నేటిధాత్రి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ లో నాయకుల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలకు సిద్ధమైంది. ఈ క్రమంలో భూపాలపల్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు మండలాల వారిగా మరియు గ్రామాల వారిగా అధిష్టానం ఇన్చార్జీలను నియమించింది. కాగా ఆయా మండలాలకు, గ్రామాలకు నియమించిన ఇన్చార్జీలు గ్రామ కమిటీలను ఎంపిక చేసిన అనంతరం మండల కమిటీ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీని భూపాలపల్లి నియోజకవర్గంలో సంస్థగతంగా బలోపేతం చేసేందుకు పార్టీలో అనుభవం కలిగిన నేతలను గుర్తించాల్సిందిగా పార్టీ నేతలను ఆదేశిస్తే..ఇదే అదునుగా భావించిన కొందరు కాంగ్రెస్ నాయకులు ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్నారు. ఈ క్రమంలో మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, రాష్ట్ర నాయకుడు కటంగూరి రాంనర్సింహారెడ్డిల నేతృత్వంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఇదే క్రమంలో శనివారం మధ్యాహ్నం చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ నేతృత్వంలో ఇదే గ్రామంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోవడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. ఒక ప్రక్క అభివృద్ధి ఎజెండాతో ..మరోపక్క పార్టీని బలోపేతం చేయడంలో..రోజుకు 18 గంటల పాటు నిర్విరామంగా పనిచేస్తు న్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏలుబడిలో ..పార్టీలో విభేదాలు ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు దృష్టి సారించి..పార్టీ క్రమశిక్షణ చర్యలను ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకొని..పార్టీకి నష్టం కలగకుండా చూసుకోవాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

# నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి

- ♦మూస పద్ధతులను విడనాడాలి
- ♦రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.... రైతులకు అవగాహన కార్యక్రమం

**కేసముద్రం, నేటిధాత్రి**

శనివారం కేసముద్రం రైతు వేదికలో " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అను ప్రోగ్రాం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేయడం జరిగింది. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు ఈ విధమైన సలహాలు చేయడం జరిగింది

1. తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలి
2. అవసరమేరకు మందులను పిచికారి చేసి మేలా ఆరోగ్యాన్ని కాపాడాలని
3. విత్తనాలు పురుగు మందుల మరియు ఎరువుల రసీదులు భద్రపరుచుకోవాలి
4. సాగునీటిని ఆదా చేసుకోవాలి
5. పంట మార్పిడి చేసుకోవాలి
6. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలి
7. పచ్చిరొట్ట ఎరువులు, పశువుల పెంట, చెరువు మట్టి వలన కలిగే ఉపయోగాలు.

వారు మాట్లాడుతూ వచ్చే వానకాలం సీజన్ 2025 - 26 గాను వివిధ పంటలలో సాగు చేసే వివిధ రకాల విత్తనాలు మరియు మేలైన యాజమాన్య పద్ధతులు, వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లి మంచి దిగబడులు పొందే మీద సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు పురాతన మూస పద్ధతులను విడనాడి, నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించి, ఖర్చులను తగ్గించి మంచి దిగబడులు, పొందాలని వారు కోరారు.



ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథులుగా కెవికె మల్యాల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్, ఎస్. మాలతి , ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘం ధనసరి అధ్యక్షులు మర్రి రంగారావు, సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాసరావు, కె వి కె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ రాంబాబు , డాక్టర్ క్రాంతి కుమార్ , మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు, తోట వెంకన్న, ఆయా గ్రామాల అభ్యుదయ రైతులు, మండలంలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, రాజేందర్, శ్రీనివాస్, రవివర్మ, సాయి చరణ్, లు పాల్గొన్నారు.

# డీఎస్పీ కార్యాలయం రెన్యు వేషన్

## ఎస్పీ కలెక్టర్ తో కలసి ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి నేటిధాత్రి:**

శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్ దగ్గర పాత భవనానికి రెన్యువేషన్ చేసిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు ఉండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని రెనోవేషన్ చేయించి పునఃప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. భవనం రెనోవేషన్ కు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. వనపర్తి పట్టణానికి, మండలాలకు పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు తన స్వంత నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొత్తగా మూడు మండలాల్లో కొత్త తహసిల్దార్ కార్యాలయాలు ఒక్కోటి రూ 32 లక్షల వ్యయంతో నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, సంబంధిత మండలాల్లో స్టేషన్ హౌస్ ఆఫీస్ లు సైతం కొత్త భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఒక సర్కిల్ కార్యాలయం, మరో ఎస్. హెచ్. ఒ మంజూరు కు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని, జిల్లా ఎస్పీ, డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో రెనోవేషన్ అనంతరం నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందు కు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని అన్నారు పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి డీఎస్పీ వెంకటేశ్వర రావును గౌరవ ప్రదంగా తన కుర్చీలో కూర్చోబెట్టారు డీఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. డీఎస్పీ వెంకటేశ్వర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎస్ ఎల్ ఎన్ మిడిదొడ్డి రమేష్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి శంకర్ ప్రసాద్ తహసీల్దార్ రమేష్ రెడ్డి, సి. ఐ లు, ఎస్సై లు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**

రామకృష్ణాపూర్ పట్టణంలో అభయ అంజనేయ స్వామి జయంతిని పురస్కరించుకొని స్థానిక విజయగణపతి దేవాలయ ఆవరణలోని హనుమాన్ ఆలయంలో పూజారి సతీష్ శర్మ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని యజ్ఞశాలలో నిర్వహించిన మహా యజ్ఞంలో హనుమాన్ మాలాధారులు పాల్గొన్నారు. పట్టణంలోని భక్తులు ఆయురారోగ్యాలతో సుఖ జీవనం సాగించాలని, స్వామివారి ఆశీస్సులు భక్తులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం



భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



- ♦కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- ♦ఇస్సీపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండ్లి ఇంద్రారెడ్డి

**నేటిధాత్రి, మొగుళ్ళపల్లి**

భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఇస్సిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పెండ్లి ఇంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమన్వయ కమిటీ సభ్యులు ఏలేటి శివారెడ్డి, మోటె ధర్మారావు, తెలిపారు. సభ్యులు మాట్లాడుతూ. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు. ఇసిపేటలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు పెండ్లి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. తన నియ మకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజేశ్వరరావు ( రాజు), గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మల్లారెడ్డి, ముకుందా రెడ్డి, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యక్షులుగా పొన్నాల ఆది రెడ్డి, ఎండిగ బొజ్జరాజు, ప్రధాన కార్యదర్శిగా గాజుల కుమారస్వామి, పెంతల కిరణ్ పాల్, కోశాధికారిగా పొన్నాల సుమన్, కార్యదర్శిగా పండుగ మల్లయ్య, ఓరుగంటి రఘు , కార్యవర్గ సభ్యులుగా దివిటీల సంపత్, మేడిద లింగారెడ్డి, ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి




➢ఆగిన దళిత బంధు ఇవ్వాలని

➢జిల్లా కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట :నేటిధాత్రి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అక్రమాలు గురించి, హుజురాబాద్ నియోజకవర్గంలో నిలిపి వేయబడిన రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, స్పోర్ట్స్ గ్రౌడ్ పనులు వెంటనే ప్రారంభించాలి అని, దళితుల అందరికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని కరీంనగర్ జిల్లాలో నిలిపివేయబడిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని మరియు కరీంనగర్ జిల్లాను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్ గారు, పాడి కౌశిక్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్ గారు, సుంకే రవిశంకర్ గారు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు గారు, జిల్లా అధ్యక్షులు %+ు% రామాక్రిష్ణా రావు గారు. మరియు మాజీ మున్సిపల్ చెర్మన్ లు కౌన్సెలర్స్ మాజీ ఎంపీపీ లు మాజీ జడ్పీటీసీలు పాల్గొన్నారు



# కోటి రూపాయల ఎస్బిఐ ప్రమాద భీమా అందజేత

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**

రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కొమిశెట్టి కిరణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా, మృతుడు కాశీపేట 2 గని లో విధులు నిర్వర్తించేవాడు. సింగరేణి సంస్థకు ఎస్బిఐ బ్యాంక్ సంస్థకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఎస్బిఐ సాలరీ అకౌంట్ ఎస్బిఐ లో మెయింటైన్ చేసినందుకు గాను కోటి రూపాయల భీమా ఎస్బిఐ బ్యాంక్ మంజూరు చేసింది. ఇట్టి కోటి రూపాయల చెక్కును నామిని అయిన మృతుని భార్య కొమిశెట్టి కోమల కు శనివారం రామకృష్ణపూర్ ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో మంచిర్యాల ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్త, ఆర్బీవో సివిఈ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి లు మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ గుగులోత్ గోపాల్, బ్యాంక్ స్టాఫ్ ప్రశాంత్,రామ కార్తిక్, వెంకటేశ్. రాజేంద్ర ప్రసాద్ , చందు, రమాదేవి లు పాల్గొన్నారు.



# తుడా టవర్స్ నిర్మాణ పనులు పరిశీలించిన ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య

**తిరుపతి, (నేటిధాత్రి):**

తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడ టవర్స్ నిర్మాణ పనులను శనివారం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడ టవర్స్ నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ప్లాన్ ప్రకారం పనులు చేయాలని, ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణా రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు..



# ఇండ్ల మధ్య మద్యం షాపు పై విచారణ

- దుకాణం తొలగించకుంటే సర్పంచులతో నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధం
- స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర స్వచ్ఛ పంచాయతీల ఆశయాన్ని కాపాడవలసిన బాధ్యత అధికారులదే
- సర్పంచ్ డి .వి.రమణ న్యాయం చేస్తామంటున్న విచారణ అధికారి



**తిరుపతి రూరల్, (నేటిధాత్రి):**

తిరుపతి రూరల్ సాయి నగర్ పంచాయతీ జయనగర్ లో నివాసాల మధ్యలో మద్యం దుకాణం వద్దంటూ గత మూడు నెలలుగా స్థానిక ప్రజలు ఉద్యమిస్తున్న విషయం విధితమే. ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో సాయి నగర్ సర్పంచ్ డివి రమణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఈ మేరకు చిత్తూరు ఎక్సైజ్ అధికారి సుబ్రమణ్యం ను విచారణ అధికారిగా నియమించారు. శనివారం ఆయన జయ నగర్ లోని మద్యం దుకాణం వద్దకు చేరుకొని అటు స్థానికులతో ఇటు మద్యం దుకాణ యాజమాన్యంతో చర్చించారు. ఈ సందర్భంగా సాయి నగర్ సర్పంచ్ డివి రమణ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని విచారణ అధికారికి మద్యం షాపు తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు. స్థానికంగా గుడి, బడి ఉందని, ఆసుపత్రి, డ్వాక్రా మహిళల యొక్క సంఘాల బ్యాంకు ,మహిళల హాస్టల్, నివాస గృహాలు ఉన్నాయని డివి రమణ తెలిపారు. నివాసాల మధ్యన మద్యం దుకాణం ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఓటేరు, అవిలాల,సాయి నగర్ లింగేశ్వర నగర్ ప్రజల్లో విద్యార్థులు మహిళలు ఈ మార్గంలోనే ప్రతినిత్యం వెళుతుంటారని తెలిపారు. మద్యం దుకాణాన్ని తొలగించిన పక్షంలో సర్పంచులు, స్థానిక మహిళలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష కూడా వెనుకాడమని హెచ్చరించారు. తిరుపతి రూరల్ మండలానికి కల్లుగీత కార్మికుల కోసం కేటాయించిన ఈ మద్యం దుకాణాన్ని మండలంలో ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చునని సూచించారు. నివాసాల మధ్య ప్రజలకు ఇబ్బందికరంగా మద్యం దుకాణం వద్దని మాత్రమే తమ డిమాండ్ అని తెలిపారు. సాయి నగర్ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్రామ సభలో మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయకూడదని తీర్మానం కూడా చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీన్ని కాపాడేందుకు ఎక్సైజ్ శాఖ తమ గ్రామానికి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఉత్తమ పంచాయతీలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటే కొందరు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుంచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పంచాయతీలో మద్యం దుకాణం ఏర్పాటుకు ఒప్పుకునే ప్రసక్తే లేదని తెలిపారు. ఇప్పటికే ఆకతాయిలు మద్యం సేవించి మహిళలపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. రోడ్డుపై కల్వర్టులపై ఈ మద్యం దుకాణం వల్ల మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతుందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, లింగేశ్వర్ నగర్ సర్పంచ్ కోటేశ్వరరావు, రిటైర్డ్ బ్యాంక్ అధికారి జయరాం నాయక్, ప్రతాప్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి అమాస పరమేశ్వరి, సి ఎస్ రమణ,శ్రీనివాసులు, జయము ని,దస్తగిరి, గీత, జయమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# రామనామ స్మరణంతో నగర సంకీర్తన



**చిట్యాల, నేటిధాత్రి:**

చిట్యాల మండల కేంద్రం లో వెంకట్రావుపల్లి సి గ్రామం లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో హనుమాన్ మాలదారులు శనివారం గ్రామం లో నగర సంకీర్తన కార్యక్రమంలి ని అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు గ్రామం లోని అన్ని పురావిధుల గుండా హనుమాన్ వేశాధారణలో రామనామా స్మరణ చేస్తు డీజే చప్పుళ్లతో అంజన్న స్వామి ల గంతులు వేస్తు హంగామా చేశారు. అదే విధంగా రామ నమా స్మరణ తో జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం గురుస్వాములు ఈగ కోటి, బ్రాహ్మం, మాసు రమేష్, చారి, అంకం రమేష్, కొక్కుల కరుణాకర్, చిలుకల సదానందం,జంగపల్లి సతీష్,అంకం సదానందం,కన్నె స్వాములు సతీష్, ప్రవీణ్, నాగరాజు, నగేష్, సురేష్, బిట్టు దేవస్థాన హనుమాన్ స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ కార్యాలయం రెన్యు వేషన్

## ఎస్పీ కలెక్టర్ తో కలసి ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి నేటిధాత్రి:**

శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్ దగ్గర పాత భవనానికి రెన్యువేషన్ చేసిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు ఉండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని రెనోవేషన్ చేయించి పునఃప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. భవనం రెనోవేషన్ కు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. వనపర్తి పట్టణానికి, మండలాలకు పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు తన స్వంత నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొత్తగా మూడు మండలాల్లో కొత్త తహసిల్దార్ కార్యాలయాలు ఒక్కోటి రూ 32 లక్షల వ్యయంతో నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, సంబంధిత మండలాల్లో స్టేషన్ హౌస్ ఆఫీస్ లు సైతం కొత్త భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఒక సర్కిల్ కార్యాలయం, మరో ఎస్. హెచ్. ఒ మంజూరు కు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని, జిల్లా ఎస్పీ, డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో రెనోవేషన్ అనంతరం నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందు కు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని అన్నారు పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి డీఎస్పీ వెంకటేశ్వర రావును గౌరవ ప్రదంగా తన కుర్చీలో కూర్చోబెట్టారు డీఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. డీఎస్పీ వెంకటేశ్వర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎస్ ఎల్ ఎన్ మిడిదొడ్డి రమేష్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ టి శంకర్ ప్రసాద్ తహసీల్దార్ రమేష్ రెడ్డి, సి. ఐ లు, ఎస్సై లు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ అందజేత




**నిజాంపేట, నేటిధాత్రి**

నిజాంపేట మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన ఎక్కల సుజాత నెల రోజుల క్రితం తమ గ్రామంలో ఆమె మొబైల్ ఫోన్ను పోగొట్టుకుంది. సీఈఐఆర్ వెబ్సైట్లో నమోదు చేయగా పోగొట్టుకున్న ఫోన్ ఐఎంఈఐ నంబర్ ను ట్రాక్ చేసి బాధితురాలికి శనివారం ఇంచార్జ్ ఎస్సై సృజన అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఎవరైనా మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్నట్లయితే అధైర్య పడకుండా సీఈఐఆర్ అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించారని పేర్కొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏఎంసి వైస్ చైర్మన్

**తంగళ్ళపల్లి నేటి ధాత్రి**

తంగళ్ళపల్లి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏఎంసి వైస్ చైర్మన్ నే రెళ్ళ నరసింగ ంగౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని సందర్శించి. వాటిని పరిశీలించారు. నిన్నటి రోజున అకాల వర్షాల కారణంగా వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసిన కారణంగా ధాన్యాన్ని. ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇకనైనా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి. అందజేసి ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరకు విక్ర ఇంచాలని. దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దని. ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల . పరశురాం. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి. జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి. రాజశేఖర్. కొత్త రవి గౌడ్. కిషన్. రమేష్. తదితరులు పాల్గొన్నారు



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వైస్ చైర్మన్

**నాగర్ కర్నూల్, నేటిదాత్రి:**

నాగర్ కర్నూలు జిల్లా ఆమనగల్ మార్కెట్ శనివారం నాడు కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి ఆకస్మిక పర్యటన సందర్భంగా ఆమనగల్ %ూజూ% ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం సేకరణ వివరాలను సంబధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డులో నిర్మిన దశలో ఆగిపోయిన పనులను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని పరిశీలించారు. కూరగాయల మార్కెట్ మాటన్,ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తే ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సమస్యను %మీూా% దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చెయ్యడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని..ప్రజలకు కూడా అన్ని సదుపాయాలు ఒకే దగ్గర ఉంటాయన్నారు.





# గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో

## మంత్రుల అవినీతిని బట్టబయలు చేసిన మంత్రి కొండా సురేఖ

- ♦మంత్రి వ్యాఖ్యలను తప్పుగా వక్రీకరించి..సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు
- ♦బీసీ మహిళా మంత్రిపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్న బీసీ సమాజం
- ♦వేముల మహేందర్ గౌడ్



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి** గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు చేసిన అవినీతి చిట్టాను విప్పిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీలోని అగ్రకులస్తులు తప్పుగా వక్రీకరించి సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని, అట్టి కుట్రలను చూస్తూ బీసీ సమాజం ఊరుకోబోదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఘాటుగా హెచ్చరించారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. కమిషన్లకు కక్కుర్తి పడి..ప్రతి పనిలో వాటాలు తీసుకుని..ధనిక తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టి వేశారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క అభివృద్ధి పని జరగాలన్నా, ఫైల్ కదలాలన్నా మంత్రులకు కమిషన్లు ఇస్తేనే పనులు జరిగేవని, కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి పథకాలలో భారీ అవినీతి జరిగిందని మంత్రి కొండా సురేఖ ఆరోపిస్తే..ఆ ఆరోపణలపై సమాజానికి స్పష్టతనివ్వాల్సిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు..వారి తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ పార్టీలోని కొందరు అగ్రవర్ణ కులస్తులు మంత్రి కొండా సురేఖ ఎదుగుదలను ఓర్వలేకపోతున్నారని, బీసీ మంత్రిగా..ఓరుగల్లు ప్రజల ముద్దుబిడ్డగా..పేద ప్రజల గుండెచప్పుడుగా..నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యి..వారి హృదయాల్లో కొలువుదీరి..ప్రజా నాయకురాలిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుని..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని మంత్రి వర్గంలో చోటు సంపాదించుకొని మిగతా మంత్రులను కలుపుకొని ..సమిష్టి నిర్ణయాలతో ప్రజా పాలనను ముందుకు తీసుకెళుతున్న తరుణంలో ..బీసీ మంత్రి అయినా కొండా సురేఖ ఎదుగుదలను ఓర్వలేక..ఆమెను టార్గెట్ చేసి..కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రివర్గం మధ్య చిచ్చుపెట్టేందుకు బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర కులస్తులు కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ..ప్రజా కోర్టులో బీఆర్ఎస్ పార్టీ అగ్రకులస్తుల వైఖరిని ఎండగడతామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

# మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో అగ్నిప్రమాదం

**జహీరాబాద్ నేటి ధాత్రి:**


సంగారెడ్డి జహీరాబాద్ మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో అగ్నిప్రమాదం సంభవించింది. పరిశ్రమలోని ఆటోమోటివ్ డివిజన్ ప్లాంట్లోని స్టోరూమ్లో మంటలు చెలరేగాయి. ప్లాంట్ నుంచి దట్టమైన పొగలు వెలువడంతో గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అప్రమత మయ్యారు. పరిశ్రమలోని ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పిన అదుపులోకి రాక పోవడంతో అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కార్మికులు, ఉద్యోగులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.



# వైసిపి హయాంలో పనిచేసిన అధికారుల వలన రాష్ట్రానికి తలవపులు

**చిత్తూరు, (నేటిధాత్రి):**

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయం లో కొందరు అధికారుల వలన రాష్ట్రానికి తలవంపులు తీసుకొచ్చారు. పలువురు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు జగన్ కి ఊడిగం చేయటం వలన ఈరోజు ఊచలు లెక్కపెట్టే పరిస్థితి వచ్చింది. రాజ్యాంగబద్ధమైన టువంటి పదవుల్లో ఉంటూ రాజ్యాం గబద్ధం గా పనిచేయకుండా రాజారెడ్డి రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేసి ఈరోజు జైలు బాట పడుతున్నారు .కోట్లాది రూపాయలు ప్రజాదనాన్ని కాపాడవలసినటువంటి అధికారులు జగన్ అడుగులకు మడుగులు ఒత్తి రాష్ట్రానికి భారతదేశంలోనే చెడ్డ పేరు తీసుకొచ్చారు. వాళ్ల తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐఏఎస్ లను భయపెట్టి వాళ్ళ దగ్గర తప్పుడు పనులు చేయించి జైలు బాట పట్టించారు. వీటిని నుండి గుణపాఠం నేర్చుకోని కొందరు బ్యూరోక్రాట్లు ఈరోజు జైలు బాట పడుతున్నారు. రాష్ట్రంలో డిజిపి స్థాయి అధికారి సీతారామాంజనేయులు, అదేవిధంగా ఐఏఎస్ అధికారులు, కేంద్ర సర్వీస్ అధికారులు వాసుదేవ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్ రెడ్డితో పాటు పలువురు జైలు బాట పట్టడం దురదృష్టకరం. రాజశేఖర్ రెడ్డి హయాంలో పనిచేసి ఓఎంసీ కేసులో రాజగోపాల్ నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష పడటం, జగన్మోహన్ రెడ్డికి చేసిన పాపాలకి వీళ్లకు కూడా భాగస్వామి ఉండటం వలన అధికారులతో జైలు నిండుతున్నాయి,అధికారుల కుటుంబాలు మనోవేదనకు లోనౌ వుతున్నాయి . ప్రజలకు సహాయం చేయకుండా... అధికారులు వైసీపీ నాయకులకు వంత పాడటం వలన ఈరోజు జైలుకు వెళుతూ, రాష్ట్రానికి తలంపులు తీసుకొస్తున్నారు. ఈ ప్రెస్ మీట్ లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, పాల్గొన్నారు...








## 5 వేల మంది పాక్ బిచ్చగాళ్లను తరిమేసిన సౌదీ

ఇస్లామాబాద్, నేటిదాత్రి:
ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాక్ నుంచి ఆ దేశ పౌరులు కొందరు విదేశాలకు వెళ్లి యాచక వృత్తి చేస్తున్నారు. అయితే వారిని భరించలేక సౌదీ ఆరేబియా ఒక్కసారిగా 5 వేల మందిని తిరిగి పాక్‌కు పంపించింది. పాక్ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహసిన్ నక్వీ శుక్రవారం జాతీయ అసెంబ్లీకి వెల్లడించారు. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ సభ్యుడు ఎంఎన్ఏ సెహర్ కమ్రాన్ అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.





## భారత్-పాకిస్థాన్ దేశాలు మళ్లీ శాంతి చర్చలు జరుపాలి

రష్యా, నేటిధాత్రి:
భారత్-పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఆ రెండు దేశాలు పరస్పర చర్చలు జరుపాలని ఇప్పటికే అమెరికా చైనా భారత్‌కు సూచించాయి. తాజాగా రష్యా కూడా ఆ జాబితాలో చేరింది. 'ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్, పాకిస్థాన్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం. ఈ విషయంలో ఇరుదేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాం' అని రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా స్పందిస్తూ.. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది. రెండు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. రెండు దేశాలు శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగినప్పుడు తమ మద్దతు పాక్‌కే అని తెగేసి చెప్పిన చైనా.. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మాత్రం సమర్థిస్తున్నట్లు పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది. ఇదిలావుంటే భారత్‌తో చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే కశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పేర్కొంది.

# ఒక్కరోజులోనే 115 మంది మృతి

## 53 వేలు దాటిన గాజా మృతుల సంఖ్య

దేస్క్, నేటిధాత్రి:
గాజా లో ఇజ్రాయెల్ మారణహోమాన్ని సృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. గత మూడు రోజులుగా వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో శుక్రవారం ఒక్కరోజే ఐడీఎఫ్ జరిపిన దాడుల్లో ఏకంగా 115 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. గాజా శివార్లలోని దేర్ అల్ బలాహ్, ఖాన్ యూనిస్ నగరంతో సహా గాజావ్యాప్తంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఇజ్రాయెల్ సేనలు బాంబుల వర్షం కురుస్తూనే ఉన్నారు. ఈ దాడుల్లో 115 మంది ప్రాణాలు కోల్పోగా.. వందలాది మంది గాయపడినట్లు గాజా ఆరోగ్య శాఖ ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్ మినహా గల్ఫ్ దేశాలలో జరిపిన పర్యటన ముగిసిన నేపథ్యంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. గాజా స్ట్రిప్ సరిహద్దులపై ఇజ్రాయెల్ దిగ్బంధం మూడు నెలలుగా సాగుతోంది. ఇక దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై బుధ-గురువారాల మధ్య రాత్రి ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో 54 మంది మరణించారు. మృతుల్లో ఓ పాత్రికేయుని కుటుంబ సభ్యుల్లో 11 మంది కూడా ఉన్నారు. అంతకు ముందు మంగళవారం రాత్రి బుధవారం తెల్లవారుజామున మధ్య జరిగిన దాడుల్లో 22 మంది చిన్నారులు సహా మొత్తం 70 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫలితంగా గత మూడు రోజుల వ్యవధిలోనే ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలో 180 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం మరో 115 మంది మరణించారు. తాజా మరణాలతో కలిపితే గాజా పోరు మొదలైనప్పటి నుంచి ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియుల సంఖ్య 53 వేలు దాటినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. లక్షలాది మంది గాయపడ్డారు.

## భారత్‌కు సమీపంలో చైనా గూఢచారి నౌక

### పాకిస్థాన్‌కు సాయం చేయడానికేనా?



న్యూఢిల్లీ, నేటిధాత్రి: చైనా గూఢచారి నౌక డా యాంగ్ యి హావో భారత జలాల్లో సంచరిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. భారతీయ నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యం, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో ఈ నౌక పసి గడుతుందని నిపుణులు చెప్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మన నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహా సముద్రం ఉత్తర తీరం వైపు అప్రమత్తంగా ఉంటున్నది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది.

### ఎందుకు ఆందోళన?

చైనా గూఢచారి నౌకలో అత్యంత అధునాతన సెన్సర్లు ఉన్నాయి. కాబట్టి మన దేశానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్ సహా, యుద్ధ నౌకల కదలికలను పసిగట్టగలదని నౌకాదళం భావిస్తోంది. బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ క్రింద చైనా-పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ నిర్మాణం జరుగుతున్నది. పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా సీపెక్ ప్రాజెక్టును నిర్మించడంపై భారత్ మొదటి నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నది. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాకిస్థాన్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులు ఉండాలి. చైనా నిఘా పెట్టడానికి ఇది కూడా ఓ కారణం కావచ్చు.

## అమెరికా జైలు నుంచి 10 మంది ఖైదీలు పరారీ




న్యూయార్క్, నేటిధాత్రి: అమెరికాలోని న్యూ ఓర్లాన్స్ జైలు నుంచి 10 మంది ఖైదీలు పరారీ అయ్యారు. జైలులో విధులు నిర్వహిస్తున్న వారి హెల్ప్‌తోనే ఇలా జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. పరారీ అయిన ఖైదీల్లో .. హంతకులు ఉన్నారు. ఓర్లాన్స్ పారిస్ జస్టిస్ సెంటర్‌లో .. విచారణ ఎదుర్కొంటున్న, జైలుశిక్ష పడాల్సిన ఖైదీలు ఉంటారు. అయితే ఆ ఖైదీల వయసు 19 ఏళ్ల నుంచి 42 ఏళ్ల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఒంటి గంట సమయంలో ఖైదీలు పరారీ అయినట్లు తెలుస్తోంది. ఓ సెల్‌లో ఉన్న టాయిలెట్ వెనుక భారీ రంధ్రం చేసి ఖైదీలు పరారీ అయ్యారు. గోడ ఎక్కి బయటకు దూకిన ఆ వ్యక్తులు సమీప రహదారి మీదకు వెళ్లినట్లు తెలుస్తోంది. పది మందిలో ఇద్దర్ని పట్టుకున్నారు. మరో 8 మంది ప్రస్తుతం ఇంకా చిక్కలేదని జైలు వర్గాలు చెబుతున్నాయి. ఖైదీల పరారీకి చెందిన నిఘా టీవీ దృశ్యాలు కూడా రిలీజ్ అయ్యాయి. పరారీ కోసం పోలీసు శాఖ వ్యక్తులే సహకరించినట్లు జైలు అధికారి హట్సన్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు. మానవ వేటను పోలీసులు కొనసాగిస్తున్నారు.


# సెలెబి సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు..

## భారత్ నిర్ణయంపై కోర్టు మెట్లెక్కిన తుర్కియే సంస్థ

దేస్క్, నేటిధాత్రి:
ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత్ కఠిన చర్యలు చేపడుతున్నది. ఇందులో భాగంగా జాతీయ భద్రతా కారణాలను చూపుతూ దేశంలోని పలు విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందించే తుర్కియే సంస్థ సెలెబి ఏవియేషన్ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం నిర్ణయంపై సెలెబి సంస్థ కోర్టుమెట్లెక్కింది. న్యూ ఢిల్లీ చర్యను ఢిల్లీ హైకోర్టులో చట్టపరంగా సవాల్ చేసింది. కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. అస్పష్టమైన జాతీయ భద్రతా సమస్యలను హేతుబద్ధంగా ఉదహరించారని తెలిపింది. భారత్ చర్య 3,791 ఉద్యోగులు, పెట్టుబడిదారుల విశ్వాసంపై ప్రభావం చూపుతుందని కంపెనీ వాదించింది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలూ లేకుండా న్యూ ఢిల్లీ ఈ ఆదేశాలు జారీ చేసిందని పేర్కొంది. కేంద్రం నిర్ణయాన్ని పక్కన పెట్టాలని కోరింది. అంతకు ముందు ఈ వ్యవహారంపై స్పందించిన సెలెబి.. తమది తుర్కియేకి చెందిన సంస్థ కాదని స్పష్టం చేసింది. అంతేకాదు, ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆయన కుమార్తె తమకు బాస్ కాదని వివరణ ఇచ్చింది. సెలెబి సంస్థను ఎర్డోగాన్ కుమార్తె సుమేయే నియంత్రిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని తెలిపింది. అంతేకాదు తమ మాతృ సంస్థలో సుమేయే పేరుతో ఎవరికీ వాటాలు గానీ, యాజమాన్య హక్కులు గానీ లేవని స్పష్టం చేసింది. కంపెనీ యాజమాన్యం హక్కులన్నీ సెలెబియోగ్లు కుటుంబ సభ్యులైన కెన్ సెలెబియోగ్లు, కెనన్ సెలెబియోగ్లులకు మాత్రమే పరిమితం అని వెల్లడించింది. వీరికి ఎలాంటి రాజకీయ అనుబంధం లేదని తెలిపింది. తమ మాతృ సంస్థలో 65శాతం వాటాలు కెనడా, యూఎస్, యూకే, సింగపూర్, యూఏఈ, పశ్చిమ ఐరోపా దేశాలకు చెందిన సంస్థాగత మదుపరులవేనని కంపెనీ స్పష్టం చేసింది. ఈ మేరకు సెలెబి సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా, తుర్కియేకి చెందిన సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ సంస్థకు గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీ కేటగిరీ కింద 2022 నవంబర్ 21 అనుమతి లభించింది. ఢిల్లీ, ముంబై, చెన్నైతో సహా తొమ్మిది ప్రధాన విమానాశ్రయాలలో కీలకమైన హై సెక్యూరిటీ కార్యకలాపాలకు సెలెబి ఏవియేషన్ బాధ్యత వహిస్తున్నది. గ్రౌండ్ హ్యాండ్లింగ్, కార్గో సర్వీసెస్, ఎయిర్‌సైడ్ ఆపరేషన్స్ వంటి కీలక విధులను ఈ కంపెనీ నిర్వహిస్తున్నది. ఈ కార్యకలాపాలన్నీ జాతీయ భద్రతతో ముడిపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో తుర్కియేకి చెందిన సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ సంస్థ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను భారత్ రద్దు చేసింది. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా, సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భద్రతా అనుమతిని రద్దు చేసినట్లు అందులో పేర్కొంది.





## ఆ రోజున ఏం జరగబోతుందో తెలుసా?..

దేశమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో 'వార్ 2' ఒకటి. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రానున్న ఈ అడ్వెంచరస్ థ్రిల్లర్‌లో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఈ నెల 20న తారక్ పుట్టిన రోజు సందర్భంగా 'వార్2'కు సంబంధించిన అప్‌డేట్‌ని హీరో హృతిక్ రోషన్ తన ఎక్స్(ట్విటర్) ద్వారా అందించారు. 'హే తారక్.. ఈ ఏడాది మే 20న ఏ అప్‌డేట్ రాబోతుందో? అసలు ఏం జరగబోతుందో నీకు తెలుసా?.. నువ్వు అస్సలు ఊహించలేవ్.. మీరంతా సిద్ధంగా ఉండండి..' అంటూ హృతిక్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. ఎన్టీఆర్ పుట్టినరోజైన ఈనెల 20న ఈ సినిమా గ్లింప్స్, లేక ట్రైలరో ఏదో ఒకటి విడుదల చేయనున్నట్టు హృతిక్ చెప్పకనే చెప్పారు. దాంతో మే 20 కోసం తారక్ అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.





## మండోదరి పాత్రలో?

వాల్మీకి రామాయణంలో సీత పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉందో.. రావణాసురుడి అర్ధాంగి మండోదరి పాత్రకు కూడా అంతటి ప్రాధాన్యత ఉంది. సీతకు ఏమాత్రం తీసిపోని మహాపతివ్రత మండోదరి. జమున, బి.సరోజాదేవి, కృష్ణకుమారి వంటి మేటి నటీమణులు ప్రాణప్రతిష్ట చేసిన పాత్ర అది. అలాంటి గొప్ప పాత్ర కాజల్ అగర్వాల్‌ని వరించిందనేది ఇప్పుడు బాలీవుడ్ మీడియాలో లేటెస్ట్ న్యూస్. రణ్‌బీర్‌కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నితేష్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక పానిండియా పౌరాణిక చిత్రం 'రామాయణ'లో యష్ రావణుడిగా నటిస్తుండగా, మండోదరిగా కాజల్ అగర్వాల్ ఖరారయ్యారట. ఇప్పటికే టీమ్ ఆమెను సంప్రదించిందనీ, కాజల్ కూడా మండోదరిగా కనిపించేందుకు సుముఖత వ్యక్తం చేశారనేది బాలీవుడ్ సమాచారం. గతవారం లుక్ టెస్ట్ కూడా జరిగిందని ఓ ఆంగ్ల వెబ్‌సైట్ ప్రచురించింది. ఇదే నిజమైతే.. కాజల్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే పాత్ర ఇదే అవుతుంది. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 2026 దీపావళికి తొలి భాగాన్ని, 2027 దీపావళికి మలిభాగాన్నీ విడుదల చేస్తామని నిర్మాతల్లో ఒకరైన నమిత్ మల్హోత్రా ఇటీవలే ప్రకటించారు.



## తెలుగులోకి రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి 2'..ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'కేసరి చాప్టర్ 2' అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మించాడు. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ కారణంగా తాజాగా ఈ మూవీని తెలుగులో విడుదల చేస్తున్నారు మేకర్స్. సురేశ్ ప్రొడక్షన్స్ పతాకంపై మే 23న ఇది తెలుగులో విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటనగా నిలిచిపోయిన ఘటనలలో జలియన్ వాలాబాగ్ ఉదాంతం ఒకటి. బ్రిటిష్ పాలకుల దుశ్చర్యకు వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ఘటనకు సంబంధించి ఉదాంతం జరిగిన తర్వాత పరిణమాలకు సంబంధించి ఈ సినిమా వచ్చింది.

### జలియన్ వాలాబాగ్ ఘటన

జలియన్‌వాలా బాగ్ ఉదాంతం 1919 ఏప్రిల్ 13న జరిగింది. ఆ రోజున, రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వేలాది మంది నిరాయుధులైన భారతీయ పౌరులపై బ్రిటిష్ ఇండియన్ ఆర్మీ కాల్పులు జరిపింది. ఈ దుర్ఘటన అమృత్‌సర్‌లోని జలియన్‌వాలా బాగ్ అనే బహిరంగ ప్రదేశంలో జరిగింది.

### నేపథ్యం:

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత, బ్రిటిష్ ప్రభుత్వం రౌలత్ చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టం ప్రభుత్వానికి ఎలాంటి విచారణ లేకుండానే ఎవరినైనా అరెస్టు చేసే అధికారాన్ని ఇచ్చింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అమృత్‌సర్‌లో కూడా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఏప్రిల్ 10న ఇద్దరు ప్రముఖ నాయకులైన డాక్టర్ సత్యపాల్ మరియు సైఫుద్దీన్ కిచ్లూలను అరెస్టు చేయడంతో ప్రజలు మరింత ఆగ్రహానికి గురయ్యారు.

### సంఘటన:

ఏప్రిల్ 13న, బైశాఖి పండుగ రోజు కావడంతో చాలా మంది గ్రామాల నుండి అమృత్‌సర్‌కు వచ్చారు. కొందరు రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలో పాల్గొనడానికి జలియన్‌వాలా బాగ్‌లో సమావేశమయ్యారు. జనరల్ రెజినాల్డ్ డయ్యర్ తన బలగాలతో అక్కడికి చేరుకుని, తోవను మూసివేసి, ఎలాంటి హెచ్చరిక లేకుండా కాల్పులు జరపమని ఆదేశించాడు. దాదాపు 10 నిమిషాల పాటు కొనసాగిన ఈ కాల్పుల్లో వందలాది మంది మరణించారు మరియు వేలాది మంది గాయపడ్డారు.

### మరణాలు మరియు గాయాలు:

బ్రిటిష్ ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 మంది మరణించారు మరియు 1200 మంది గాయపడ్డారు. అయితే, భారతీయ నాయకులు మరియు ఇతర స్వతంత్ర విచారణ కమిటీల ప్రకారం మరణించిన వారి సంఖ్య 1000 కంటే ఎక్కువ ఉంటుంది. ఈ ఉదాంతం భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక మలుపు తిప్పింది. ఇది భారతీయుల్లో బ్రిటిష్ పాలన పట్ల తీవ్రమైన ఆగ్రహాన్ని కలిగించింది మరియు స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ తన నైట్‌హుడ్ బిరుదును తిరిగి ఇచ్చేశారు. మహాత్మా గాంధీ సహాయ నిరాకరణోద్యమానికి పిలుపునిచ్చారు.

## 'హరి హర వీరమల్లు' గ్రాండ్ ప్రెస్ మీట్..


ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రాలలో హరిహర వీరమల్లు ఒకటి. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీని జూన్ 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీకి సంబంధించి మే 21న గ్రాండ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ ప్రెస్ మీట్‌లో సినిమాకు సంబంధించిన కీలక వివరాలను వెల్లడించనున్నట్లు సమాచారం.




## 'పూరిసేతుపతి' ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్

సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక ఎన్‌ఎమ్ క్రేజీ పాన్ ఇండియా సినిమాలో నటించే అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో తమిళ స్టార్ విజయ్ సేతుపతికి జోడీగా ఆమె కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ, నిహారిక ఎన్‌ఎమ్ ఇటీవలే తమిళంలో 'పెరుసు' సినిమాతో నటిగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూరి జగన్నాథ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌లో ఆమెకు కీలక పాత్రలో అవకాశం వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నిహారిక ఎన్‌ఎమ్ సోషల్ మీడియాలో తన కంటెంట్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు. ఇప్పుడు ఆమె పాన్ ఇండియా సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుందనే వార్తలతో అభిమానులు, సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది ఆమె నటిగా కెరీర్‌లో మరో ముఖ్యమైన అడుగు కానుంది. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జూన్ 2025 నుంచి సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. ఈ సినిమాలో టబు, కన్నడ నటుడు దునియా విజయ్ కూడా ముఖ్య పాత్రల్లో నటించనున్నట్లు సమాచారం.

## కమల్ హాసన్ 'థగ్ లైఫ్' ట్రైలర్ విడుదల



తమిళ విలక్షణ నటుడు కమల్ హాసన్ నటిస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ మరియు రెడ్ జెయింట్ మూవీస్ బ్యానర్‌లపై ఈ చిత్రం రూపొందుతుండగా.. ఈ చిత్రానికి లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహిస్తున్నారు. సిలంబరసన్ టి.ఆర్., త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్, అభిరామి మరియు నాజర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా జూన్ 05న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే గ్యాంగ్‌స్టర్ డ్రామా తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. నాయకుడు తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

జిల్లాల వారిగా డిఎం ,డిఎస్ఓ, డిటిల అక్రమాలు , ఆస్తులపై త్వరలో వరుస కథనాలు మీ "నేటిధాత్రి"లో


## "సివిల్ సప్లై"లో అవినీతి పందికొక్కులు"... ఎపిసోడ్ 1

# చిన్న మిల్లర్లు చితికి పోతున్నారు!

# ఉద్యోగులు వేధించుకు తింటున్నారు!!

## మిల్లర్లను వేదించొద్దన మంత్రి , కమిషనర్ ఆదేశాలు జారీ చేసినా పెడ చెవిన పెడుతున్నారు




- ఉద్యోగుల తీరుతో మిల్లర్లు ఆగమౌతున్నారు
- పై స్థాయి అధికారుల కళ్లు గప్పి అక్రమాలకు తెగబడుతున్నారు
- ప్రభుత్వాన్ని ఉద్యోగులే అబాసుపాలు చేస్తున్నారు
- దశాబ్దాల తరబడి ట్రాన్స్ ఫర్లు లేకుండా తిష్ట వేసుకుని కూర్చున్నారు
- ఏసిబి,ఇన్‌కం ట్యాక్స్ అధికారులు దాడులు చేస్తే సివిల్ సప్లయ్ ఉద్యోగుల బండారం మొత్తం బైటపడుతుంది

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దేవుడు వరమిచ్చినా పూజారి కరునించడం లేదన్నట్లు వుంది సివిల్ సప్లైశాఖలోని జిల్లా స్థాయి ఉద్యోగుల సంగతి. రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు మిల్లర్లను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని ఎంత చెప్పినా జిల్లా స్థాయి ఉద్యోగులు పట్టించుకుంటున్న పాపాన పోవడం లేదు. వారి ఆగడాలు ఆపడం లేదు. వారి దోపిడీ ఆడగం లేదు. ఆ శాఖ కమీషనర్ ఆదేశాలు కూడా జిల్లాల అధికారులు బేఖాతరు చేస్తున్నారు. పొరపాటున రైస్ మిల్లర్లు కమీషనర్ ఇచ్చిన ఆదేశాల గురించి ప్రస్తావిస్తే ఏకంగా ఆయన్నే వచ్చి వడ్లు కొనుగోలు చేసుకొమ్మని చెప్పమని బిరుసు సమాదానాలిస్తున్నారట. వడ్లు ఆయననే కేటాయించమని అడగండి అంటూ మిల్లర్లను హేళనగా మాట్లాడుతున్నారట. అంత బలుపు మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులకు ఎదురు చెప్పలేక, వారి చెప్పిందానికల్లా తలూపలేక, అడినంత సొమ్ము ముట్ట చెప్పలేక రైస్ మిల్లర్లు విలవిలలాడిపోతున్నారు. అటు మిల్లులు నడవక, ఇటు ఉద్యోగులు అడిగినంత ముట్ట జెప్పలేక మిల్లులు మూసుకోవడం తప్ప మరో గత్యంతరం లేదని మధనపడుతున్నారు. జిల్లాల్లో డిటి నుంచి మొదలు, డిఎం వరకు వున్న ఉద్యోగుల మూలంగా చిన్న రైస్ మిల్లర్లు చితికిపోతున్నారు. వేదించుకు తింటున్న ఉద్యోగులను తట్టుకోలేకపోతున్నారు. లక్షలకు లక్షలు డిమాండ్ చేస్తుంటే ఎక్కడి నుంచి తెచ్చివ్వాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ఐదు లారీల వడ్లు కేటాయించడం కోసం రూ.5లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ఐదు లారీల వడ్లను బియ్యంగా మార్చి అమ్మితే వచ్చే లాభమే లక్ష అయితే, ఉద్యోగులకు రూ.5లక్షలు ఎలా చెల్లించలేక మిల్లులు మూసుకుంటున్నారు. ఇంతటి దుర్మార్గానికి ఉద్యోగులు పాల్పడుతున్నా పై స్థాయి అదికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాలు కమీషనర్ వరకు చేరకపోతున్నాయి. కొంత మంది మిల్లర్ల అసోసియేషన్ ముఖ్యులు కూడా చిన్న మిల్లర్లను ఇబ్బందులు పెట్టాలనే చూస్తున్నారు. ఉద్యోగుల చేత వారిని మిల్లర్ సంఘాల ముఖ్యులు కూడా ఉద్యోగులకు సహకరిస్తున్నారు. నిజానికి మిల్లర్లకు సమస్యలొస్తే సహకరించాల్సిన మిల్లర్ల అసోసియేషన్ ఉద్యోగులతో లోపాయి కారి ఒప్పందాలతో చిన్న మిల్లర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సన్న బియ్యం పథకం అమలు చేస్తోంది. దాని విజయవంతం చేయడం కోసం ప్రభుత్వం కొంత ఉదారమైన విధానాలు అవలంబించాలని చూస్తోంది. పైగా సన్న బియ్యం పథకం దిగ్విజయంగా సాగాలన్న లక్ష్యంత కమీషనర్ కూడా ఎంతో కృషి చేస్తున్నారు. చిన్న మిర్లర్లు కోటి ఆపైన వున్న బకాయిలపై ఉద్యోగులు ఒత్తిడి చేయొద్దని, వారికి వడ్లు కేటాయించడంలో సమస్యలు సృష్టించొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా స్థాయి ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్‌లలో ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. అయినా జిల్లా స్థాయి ఉద్యోగులు అటు ప్రభుత్వం, ఇటు కమీషనర్ మాట కూడా లెక్క చేయడం లేదు. దాంతో చిన్న మిల్లర్లు ఆగమైపోతున్నారు. రాష్ట్ర స్థాయి అదికారుల కళ్లు గప్పి అక్రమాలకు తెగబడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని సివిల్ సప్లై శాఖ జిల్లా స్థాయి అదికారులు అబాసు పాలు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని మిల్లర్లు నిందించేలా కొన్ని జిల్లాల సివిల్ సప్లై ఉద్యోగులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అనేకం వెల్లువెత్తుతున్నాయి. చిన్న మిల్లర్లను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయొద్దని ఇప్పటికే కమీషనర్ పలు మార్లు హెచ్చరించారు. మిల్లర్లు ప్రభుత్వానికి బకాయిలు వుండడమే కాదు, ప్రభుత్వం కూడా మిల్లర్లకు బకాయిలు వున్న మాట వాస్తవం. అందువల్ల ఇప్పుడున్న పరిస్థితుల్లో కోటిన్నర వరకు బకాయిలు వున్న ఏ మిల్లర్‌ను సమస్యలు సృష్టించొద్దని సూచించారు. అంతే కాకుండా ఆపై కూడా బకాయిలు వున్న మిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా అండర్ టేకింగ్ లెటర్లు తీసుకొనైనా వడ్లు కేటాయించాలని చెప్పినా ఉద్యోగులు వినడం లేదు. వాళ్ల వద్ద అలాంటివేమీ అవసరం లేదు. మాకెంతిస్తావన్న బేరాలు తప్ప ప్రభుత్వ ఆదేశాలను ఉద్యోగులు పట్టించుకోవడం లేదు. మిల్లర్లకు వేధింపులు ఆపడం లేదు. మిల్లర్లకు సహరించి, ప్రబుత్వ లక్ష్యాలిను నెరవేర్చాల్సిన బాధ్యత కలిగిన ఉద్యోగులు తమ స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తున్నారని చెప్పడానికి ఇంత కన్నా నిదర్శనం మరొకటి లేదు. ఇక్కడ ఒక సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం వుంది. వరంగల్ జిల్లాలో ఓ వ్యక్తి కొత్తగా ఒక మిల్లులను ఏర్పాటు చేసుకున్నాడు. సుమారు 12 కోట్ల రూపాయల వరకు బ్యాంకు రుణం తెచ్చుకొని 9 నెలల క్రితం మిల్లు నిర్మాణం, మిషన్ ఏర్పాటు అన్ని పనులు పూర్తి చేసుకున్నారు. ఇక మిల్లు నడిచేందుకు అవసరమైన వడ్ల పర్మిషన్ కోసం సివిల్‌సప్లై శాఖకు దరఖాస్తు చేసుకున్నాడు. తొమ్మిది నెలల క్రితం పెట్టిన ధరఖాస్తు ఇంత వరకు ఆన్ లైన్ లో కూడా నమోదుచేయలేదు. ఆ ఫైల్ డిటి నుంచి పై అధికారి వరకు వెళ్లలేదు. తొమ్మిది నెలలుగా ఆ మిల్లర్‌ను తిప్పించుకుంటున్నారు. అతన్ని పిండాల్సినంత పిండేశారు. కాని ఫైల్‌ను పక్క టేబుల్‌కు కూడా కదల్చలేదు. అప్పటి నుంచి ఫైల్ గురించి డిటిని అడిగితే డిఎస్ఓ వద్ద వుందంటారు. డిఎస్ఓను అడిగే డిఎం.దగ్గరుందంటారు. డిఎంని అడిగితే కమీషనర్ కార్యాలయానికి చేరిందంటారు. ఇదిగో అదిగో అంటూ మిల్లర్ వద్ద నుంచి నొక్కేసేది నొక్కేస్తూనే వున్నారు. కాని ఆయన పని మాత్రం చేయలేదు. నెలకు రూ.9లక్షల రూపాయలు బ్యాంకు వడ్డీలు చెల్లిస్తూ, శాఖ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాడు. తాజాగా తెలిసిందేమిటంటే అసలు ఆఫైల్ డిటీ టేబుల్ నుంచి కదల్లెదు. కనీసం ఆన్‌లైన్‌లో కూడా పెట్టలేదు. అంటే ఉద్యోగుల నిర్లక్ష్యం, అలసత్వం ఎలా వున్నాయో అర్థం కావడం లేదు. ఈ విషయాన్ని ఆ మిల్లర్ పై స్థాయి అదికారుల దృష్టికి తీసుకెళ్లి, అక్కడి నుంచి ఫోన్ చేయిస్తే సదరు వ్యక్తి మీద కక్ష కట్టినంత పనిచేస్తున్నారు. పై స్థాయి అదికారి ఉద్యోగాలు పోతాయని హెచ్చరించినా కిందిస్థాయి డిటీ, డిఎస్ఓలు కనీసం భయపడడం లేదంటే ఎలా తయారయ్యారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకు తిన్నది కాదని, మళ్లీ ఎంతిస్తావంటూ లెక్కలు చెబుతున్నారంటే ఉద్యోగులు అవినీతి ఏ స్థాయికి చేరుకున్నదో తెలిసిపోతోంది. అంతే కాదు పై స్థాయి నుంచి ఫోన్ రాగానే ఆన్‌లైన్ చేయాలా..మరో పది రోజులు తిప్పించుకుందాంలే..అంటూ ఆ వ్యక్తి ముందే ఉద్యోగులు మాట్లాడుకోవడం అంటే ఉద్యోగం పోతుందన్న భయం కించిత్ కూడా లేదు. ఎందుకంటే కొన్ని సంవత్సరాలుగా ఆ ఉద్యోగులు ఎలాంటి ట్రాన్స్‌ఫర్లు లేకుండా పాతుకుపోయారు. మిల్లర్ల ఇచ్చే లక్షలకు బాగా అలవాటు పడ్డారు. మిల్లర్లను బెదిరించి వసూలు చేసే ఆదాయం కోట్లలో పేరుకుపోయింది.
ఉద్యోగమంటే లెక్కలేకపోతోందని అంటున్నారు.
ఉద్యోగులు తిరుపతి వెళ్లాలన్నా, అక్కడ వసతులు ఏర్పాటుకు అయ్యే ఖర్చులన్నీ మిల్లర్లే భరించాలి. ఇక ఎంజాయ్ మెంటు కోసం గోవా లాంటి విహర యాత్రలు ఉద్యోగులు చేయాలంటే కూడా మిల్లర్లు ఆ ఖర్చు భరించాల్సిందే అన్నంత దోపిడీ జరుగుతోంది. ఇదంతా భహిరంగ రహస్యమే అయినా మిల్లర్లను వేదించకుండా వుండలేదు. పెద్ద పెద్ద మిలర్లు, యూనియన్ ప్రతినిధులకు వడ్లు కేటాయించడం కోసం చిన్న చిన్న మిల్లర్లను లేకుండా చేయడం కోసం ఉద్యోగులు పని గట్టుకొని వేధింపులకు గురిచేస్తున్నారన్న విమర్శలున్నాయి. మిల్లర్ ఇండస్ట్రీ మరింత పెరిగేందుకు కృషి చేయాల్సిన ఉద్యోగులు ఆ వ్యవస్థలో పెద్దల కోసం చిన్న చిన్న మిల్లులే లేకుండా చేయడం అంటే ప్రభుత్వ లక్ష్యాలకు గండి కొట్టడమే అవుతుంది. పెద్ద మిల్లర్ల కోసం చిన్న మిల్లర్లను ఎన్ని రకాలుగా వేధించాలో అన్ని రకాలుగా వేధిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ శాఖలో పనిచేసే
ఉద్యోగులు మిల్లర్లను మించిన సంపాదన పరులుగా మారిపోయారు. దశాబ్దాల తరబడి ఒకే కార్యాలయంలో పనిచేస్తుండడంతో మిల్లర్లను వేధించడం ఎంతో సులువైపోతోంది. డిఎం స్థాయి నుంచి డిఎస్ఓ, డిటిలు అక్రమాలకు బాగా అలవాటు పడిపోయారు. కోట్లుకు కోట్లు కూడబెట్టుకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారిపై ఏసిబి, ఇన్‌కం ట్యాక్స్ అధికారులు దాడులు చేస్తే వారి బండారం మొత్తం బైట పడుతుంది. అలా అవినీతికి అలవాటు పడి మిల్లర్లను పీడిస్తున్న ఉద్యోగులపై జిల్లాల వారిగా వరుస కథనాలు త్వరలో ...మీ నేటిధాత్రిలో వరుసగా...

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999